వందన. పుస్తకము - చింతామణి   సంపుటము - 2
సంచిక - 7

శ్రీ

చింతామణి.

ఇది మాసమున కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౨.] రాజమహేంద్రవరము: [సంచిక ౩.
నందన సంవత్సర పుష్యమాసము.

కృతివిమర్శనము.

హరిశ్చంద్ర నలోపాఖ్యానము— శ్రీ వసుచరిత్ర కృతికర్తయగు రామరాజభూషణునిచే రచియింపఁబడినదియు వ్యాఖ్యాన సహితముగా శ్రీమదముద్రిత గ్రంథ చింతామణి పత్రికాధిపతులగు బ్రహ్మశ్రీ పూండ్ల రామకృష్ణయ్యగారిచే వ్రాయఁబడిన టీకతోఁ గూడ ముద్రింపఁబడినదియు నగు హరిశ్చంద్ర నలోపాఖ్యాన ద్వ్యర్థి కావ్యముయొక్క ప్రథమాశ్వాసమును జదివి యానందించినాము. వసుచరిత్ర గ్రంథకర్తవంటి మహాకవిచే రచియింపఁబడిన కావ్యమునుగూర్చి మా యభిప్రాయమును వ్రాయుట యనావశ్యకము. రామరాజభూషణుఁడు మృదుమధురపద భూయిష్ఠముగాను నానావిధచమత్కారాలంకార బంధురముగాను కవిత్వము చెప్పుటయం దసమాన సామర్థ్యముగలవాఁడు. ఈ కావ్యము మొదటినుండియుఁ గడవఱకును శ్లేషప్రధానమయిన దగుటచేతఁ గొన్నిచోట్ల రసపుష్టి యంతగాఁ గలుగకపోయినను మొత్తముమీఁద శ్లేషకావ్యముండఁ గలిగినంత రసవంతముగా నున్నదనుటకు సందేహము లేదు. ఈగ్రంథము బహు విషయములయందు రాఘవపాండవీయమునకుఁ జాలదని పలువురయభిప్రాయము. రాఘవపాండవీయమును రచించి మొట్టమొదట తెలుఁగునందు శ్లేషకావ్యములకు దారితీసినవాఁడన్న హేతువుచేత నేకాక సమస్తవిధముల చేతను పింగళి సూరనార్యుని కవిత్వము శ్లాఘాపాత్రమయినదనుట కణుమాత్రమును సందేహము లేదు. అయినను హరిశ్చంద్ర నలోపాఖ్యానముకూడఁ గొన్ని విషయములయందు రాఘవపాండవీయమునకుఁ దీసిపోయినను గొన్నివిషయములయందు దానిని మించియున్నదని చెప్పవచ్చును. పూండ్ల రామకృష్ణయ్యగారు శ్రమపడి కొంత గ్రంథశోధన చేసి దీనికి మంచిటీకను వ్రాసియున్నారు. పడిన ప్రయాసమునకుఁ బ్రతిఫలము కలుగునట్లుగా సర్వకలాశాలాధ్యక్షులు దీనిని ౧౮౯౪వ సంవత్సరపు పట్టపరీక్షకు పఠనీయగ్రంథముగా నిర్ణయించినందున కెంతయు సంతోషించుచున్నాము. ఇట్లు పరీక్షకుఁ బెట్టఁబడిన గ్రంథము నిర్దుష్టముగా నుండుట యావశ్యకము. ఇప్పుడు ముద్రింపఁబడిన గ్రంథమునందు స్ఖాలి

త్యము లనేకములు కానవచ్చుచున్నవి. విద్యార్థులు తప్పులొప్పులనుగా నెంచి భ్రమపడకుండుటకయి శుద్ధపత్రము నొకదానిని వెంటనే ప్రకటించుట సముచితముగా నుండునని భావించుచున్నాము. ఉదహరించు, జనకతండ్రి, పాలకతండ్రి, వ్యాఖ్యాతృనకు, లేకనే, నిరసించేబాగు, బహుమాటలు, తనకునివ్వఁగా, చాలావినుట, మించకుండా, మొదలుగాఁగల వ్యాకరణదుష్టములయిన ప్రయోగము లనేకము లీ ముద్రిత పుస్తకమునందు గోచరించుచున్నవి.

ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసము— శ్రీ మదముద్రిత గ్రంథ చింతామణీ పత్రికాధిపతులగు బ్రహ్మశ్రీ పూండ్ల రామకృష్ణయ్యగారిచే వ్రాయఁబడిన పెద్దపీఠికతోడఁగూడ ముద్రింపఁబడిన యీ గ్రంథము మాకార్యస్థానమును జేరినది. కృతికర్తయైన గణపవరపు వేంకటకవి యీ గ్రంథ రచనమునం దెంతో కష్టపడియున్నాఁడు. పూర్వకవు లెవ్వరు నొక్క గ్రంథమునందుఁ జెప్పఁబ్రయత్నింపని వివిధములయిన బంధములు మొదలయినవాని నీకవి బహుప్రయాసపడి యీ యేకాశ్వాసగ్రంథమునందుఁ జేర్చియున్నాఁడు. ఇది బంధగర్భకవిత్వములకును చిత్రకవిత్వమునకును లక్ష్యగ్రంథముగా నుద్దేశింపఁబడినదగుటచేత దీనిని జేయుటయందు కవి యెంతకష్టపడినను, పడినశ్రమమును విచారించి రసికు లెంతయాశ్చర్యపడినను, దీనిని జనువారికి మాత్రము కథాచమత్కృతినిబట్టికాని రసపుష్టినిబట్టికాని కలుగవలసిన యానందము కలుగదు. ఇటువంటి గ్రంథములనుజూచి సంతోషించెడు కాలము పోవుచున్నది. ఇప్పుడు హృదయాహ్లాదకరముగా నర్థకల్పనము చేయుటయందును శ్రోత్రపేయముగా మృదుమధురవాక్యములను గూర్చుటయందును స్వభావవిరుద్ధములు గాకుండ వస్తువర్ణనలు చేయుటయందును చిత్తాకర్షకముగా నీతిజ్ఞానపోషణము చేయుటయందును కవి సమర్థుఁడగునా కాఁడా యన్న యంశము ముఖ్యముగా విచారింపఁబడునుగాని కవి పద్యములోఁ బద్యమును దూర్చినాఁడా, యేకాక్షరముతోనే పద్యమంతయు నింపినాఁడా, పద్యములోని యక్షరములను ఖడ్గాది క్రమమున నమర్చి కూర్చినాఁడా, యన్న యంశమంతగా విచారింపఁబడదు. కాఁబట్టి యిట్టి గ్రంథములు గ్రంథకర్త యతికష్టపడెనని యద్భుతపడి సంతోషించుటచే చరితార్థములు కావలసినవేకాని యుపయుక్తములైనవి గావు. ఈ పుస్తకమునకు పీఠిక వ్రాయుటలో రామకృష్ణయ్యగారు నరసభూపాలీయము మొదలయిన బహు గ్రంథములను పరిశోధించి వానిలోని పద్యములతోడ నీ ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసములోని పద్యములను బోల్చి మిక్కిలి శ్రమపడియున్నారు. ఈగ్రంథము చిత్రగర్భ బంధకవిత్వములయం దాదరముగల యెల్లవారిచేతను చదువఁదగి యానందింపఁ దగియున్నది.

—:0:—

నీతికథలు.



ఏదుపందియు పాములును.

ఒకగుహలో పాములనేకములువసించుచుండఁగా, ఏదుబందియొకటి యక్కడకువచ్చి తాను విశ్రాంతిపొందుటకు కొంచెము తావిండని వేడుకొనెను. ఆపాములు కొంచెము త్రిగిలి యిక్కడనుండుమని దానికొకమూల కొంచెము చోటిచ్చెను. ఆ యేదుబంది లోపలప్రవేశించిన తరువాత మెల్లమెల్లగా లోపలికి జరగి పాములమీఁదికి రానారంభించెను. ఏదుపంది ముండ్లుగ్రుచ్చుకొన మొదలుపెట్టినందున సహింపలేక యాపాములు దానినావలికి పొమ్మనియడిగెను. అప్పుడాయేదుబంది పాములను లక్ష్యముచేయక యాగుహాలో తనకేమియు నిబ్బంది లేక సుఖముగానేయున్నదనియు, ఎవ్వరికిబ్బందిగానున్నదో వారేగుహనువిడిచి మఱియొకచోటు చూచుకొనుట యుచితముగా నుండుననియు, చెప్పి, ముండ్లుగ్రుచ్చుకొనునట్లుగా మఱింతమీఁదికి జరగసాగెను. అప్పుడాపాములు మొట్టమొదట దానికి తావిచ్చినందుకు పరితాప పడవలసివచ్చెను.

గీ॥ నరులు బ్రతిమాలుకొని తొల్త నారులచెంతఁ
జేరి పిదప వారికె కీడుచేయుచుంద్రు;
కావునను బుద్ధిమంతులు కన్నుగలిగి
దుష్టులను జెంతఁజేర్పక తొలఁగవలయు.



సింహము.

శౌర్యమునందు మిక్కిలి ప్రసిద్ధికెక్కి మృగరాజని పేరొందిన యొకసింహ మొకనాఁడరణ్యములో తిరుగుచు నొకగుహ చెంత నిలుచుండి గర్జనము చేసెను. అప్పుడాగర్జనము గుహయందు మాఱుమ్రోయఁగా సింహమాశ్చర్యపడి యెవ్వరో తన్నుఁజూచి గర్జించుచున్నారనుకొని రోషముతో "ఇట్లు గర్జనము చేసిన నిర్భాగ్యుఁ డెవ్వఁడు!" అని కేక వేసెను. ఆమాటలే మరల గుహలోనుండి ప్రతిధ్వనిగా బయలువెడలెను. అందుమీఁద సింహమునకు మఱింతకోపమువచ్చి "నీవెవ్వఁడవు?" అనియఱచెను. గుహలోనుండి మరల "నీవెవ్వఁడ" వన్నయఱపు బిగ్గఱగా వినఁబడెను. నేనెవ్వఁడనో కనఁబఱచెదను యుద్ధమునకురమ్మని సింహము ముందుకు నడిచెను. అప్పుడామాటలే గుహలోనుండి సింహమునకు మఱింతబిగ్గఱగా వినఁబడెను. అందుమీఁద సింహము తనకంటె గొప్పశత్రుఁడెవ్వఁడో వచ్చి తన్నెదిరించుచున్నాఁడనుకొని యేమియుతోఁచక యాలోచించుచు నిలువఁబడెను. జరిగినదంతయు వినుచున్న యొకనక్క చేరువపొదలోనుండి లేచివచ్చి "ఓమహారాజా! మీరిప్పుడువిని భయపడినది మీధ్వనియేకాని మీశత్రువుది కాదు" అని నవ్వుచుచెప్పి మృగరాజుయొక్క భయమును తీర్చెను.

గీ॥ జనులు భయకారణము లేక జగతిలేని
యాపదలనూరకూహించి యడలుచుంద్రు;
ధీరుఁడల్పకారణముల దిగులుపడక
నిలిచి సత్కార్యములఁబూని నిర్వహించు.

(౨౭౬-పుట శేషము.)

ది హానరెబిల్ సర్ తిరువారూర్ ముత్తుసామి అయ్యర్, కె. సి. ఐ. ఇ.

ది హానరెబిల్ సర్ తిరువారూర్ ముత్తుసామి అయ్యర్ బి. యల్ అండు సి. ఐ. ఇ. గారు ౧౮౩౨ సంవత్సరము జనవరు ౨౮వ తేదీని తంజావూరుజిల్లా వుచ్చువాడి గ్రామములో జనన మొందిరి. ఆయన తండ్రి వేంకటనారాయణ శాస్త్రిగారు మిగుల ఘనతకెక్కిన కుటుంబములోఁ జేరినవారై యుండిరి. ఈయనకు సుమారెనిమిది వత్సరముల ప్రాయము రాకపూర్వమే తండ్రిగారికి నేత్రావరోధము సంభవించినందునఁ గుటుంబ భారమంతయు నీయనయు, ఈయనకంటె నాలుగు సంవత్సరములు పెద్దవాఁడగు సోదరుఁడును వహించవలసి వచ్చెను. తంజావూరు జిల్లాలో నాకధనవంతుని కొమార్తెయగు వీరితల్లిగారు కుమారుల విద్యాభ్యాసమునకయి తిరువారూరు పట్టణమును చేరెను. తల్లిగారి సంరక్షణలోనుండి ముత్తుస్వామి అయ్యరుగారు అరవభాషయందు విద్యనేర్చి తిరువారూరు తాలూకాకచేరీలో నట్టుకరణము (తాలూకా అక్కౌంటెంటు) నొద్ద పనినేర్చుకొనుచుండెను. ముత్తుస్వామి అయ్యరుగారికి పదునాలుగేండ్ల ప్రాయమునందు తల్లిగారు పరలోకగతులైరి. ఆమెయొక్క బోధనవలన విద్యాభివృద్ధి చేసికొనవలెనను తలంపు ముత్తుస్వామి అయ్యరుగారికి చిన్నతనమునందే కలిగెను. తల్లిగారి మరణమువలనను తండ్రిగారి యంధత్వముచేతను కొంతకాలమువరకు ముత్తుస్వామి అయ్యరుగారు విద్యాకృషి మానవలసివచ్చెను. అందుచేత కరణముదగ్గిర గుమాస్తాగానుండెను. ౧౮౪౬వ సంవత్సరమునందు సర్ హెన్రీ మంగామరీగారికి మిత్రులగు ముత్తుస్వామి నాయర్ గారు తిరువారూరుకు తహశ్శీల్దారుగా నియమింపఁబడెను. ఆయన అయ్యర్ గారియొక్క బుద్ధికుశలతయు, విద్యాసక్తియుఁ గనిపెట్టి కరణపుగుమాస్తాపని మానివేసి నాగపట్టణపు మిషన్ పాఠశాలలోఁ బ్రవేశించుమని అయ్యరుగారితో సెలవిచ్చెను. ఈ ఘనమైన పురుషుని దాతృత్వసహాయముచే ముత్తుస్వామి అయ్యరుగారు నాగపట్టణ పాఠశాలలో నాంగ్లేయవిద్య నభ్యసించి యొకసంవత్సర మయినతరువాత సేటు మదారాస్ హైస్కూలులోను పిమ్మట రాజకీయ శాస్త్ర పాఠశాలలోను విద్యను ముగించిరి. పాఠశాలలోఁ జదువుచున్నప్పుడు మంగామరీగారు అయ్యరుగారి క్షేమము నారయుచు మిగుల శ్రద్ధతోఁ గాపాడుచుండిరి. విద్యార్థిగా నున్నప్పుడు తంజావూరు

కలెక్టరుగారగు బిషప్ దొరగారును, రాజా సర్ టి మాధవరావు కె. సి. యస్. ఐ. గారును హరిరావుగారును అయ్యరుగారికి మిగుల సహాయముఁ జేసిరి.

మదరాస్ హైస్కూలు ౧౮౫౫వ సంవత్సరమునందు రాజకీయ శాస్త్రపాఠశాలగా నేర్పరుపఁబడినప్పుడు ముత్తుస్వామి అయ్యరుగారు భాషాపరిజ్ఞానములో ప్రథమతరగతి యోగ్యతాపత్రిక (Certificate) నంది యేటేట లార్డు యెల్ఫిన్‌స్టన్ ప్రభువుగారిపేర నాంగ్లేయభాషలో నుపన్యాసములు చక్కఁగ వ్రాయు విద్యార్థుల కియ్యఁబడు బహుమతి నందుకొనెను. రాజధానియొక్క యన్నిభాగములనుండి వచ్చిన విద్యార్థులను విద్యావిషయవిచారణసభవారు చేసిన పరీక్షలో అయ్యరుగారు మొదటివారుగాఁ గృతార్థులయి ౫౦౦ రూపాయల విశేషబహుమతి నందుకొనిరి. ఆయన రాజకీయోద్యోగములో నెట్టిదానికైనను సమర్థులని ఫోర్టుసెంటుజార్జి గెజెటులో ప్రచురముచేసిరి. ఆకాలములోఁ బరీక్షకులలో నొకరగు హాలొవె దొరవారికిని హైస్కూలు విద్యావిచారణసభకుఁ గార్యదర్శిగారయిన సర్ అలెగ్జాండర్ అర్‌బత్‌నట్ గారికిని అయ్యరుగారియందు మిగుల దయపుట్టెను. ఆ సమయమునందు రాజకీయ శాస్త్రపాఠశాలయందుఁ బ్రధానోపాధ్యాయులగు పవల్ దొరవారు ముత్తుస్వామి అయ్యరుగారిని ఇంగ్లాండునకుఁబోయి సివిల్ సర్వీసు పరీక్షకుఁ జదువుకొనుటకిచ్ఛగలదాయని పృచ్ఛచేసిరి. కాని అయ్యరుగారదివరకే గృహస్థాశ్రమమునందుఁ బ్రవేశించియుండుటచేతను, నావికాయాత్రవలన వర్ణసంకర మగునను భయముచేతను, అట్లుచేయుట కియ్యకొనరైరి. తరువాత సర్ హెన్రీ మంగామరీగారి కృపచే తంజావూరుజిల్లాకలెక్టరువారి కచేరీలో రికార్డుకీపరు పనికి నియమింపఁబడెను. పిమ్మట ౧౫౦ రూపాయల జీతముగల పాఠశాలాపరీక్షకపదము నొంది తన పైయధికారి యయిన రివరెండు రిచ్చర్డు దొరవారి మెప్పువడసి వారిద్వారా రాజధానియందలి విద్యావిషయోద్యోగులలోఁ బ్రధానుఁడగు సర్ అలెగ్జాండరు అర్‌బత్‌నట్ గారి దయకుఁ బాత్రుఁడయ్యెను. ఈయుద్యోగములోనుండి ముత్తుస్వామి అయ్యరుగారు బి. యల్. పరీక్షలోఁ గృతార్థులయి మదరాసు సర్వకలాశాలలో యోగ్యతాపత్రికను పొందినవారయిరి. అనంతరము డిస్ట్రిక్టు మునసపుగా నియమింపఁబడి కొన్నిసంవత్సరములు పనిఁజేసెను. అప్పటి కాలములో మండల న్యాయస్థానాధిపతియగు బోషాంప్రదొరగారు అయ్యరుగారి బుద్ధికుశలతకు మిగుల వెరగంది తానెరిగిన హిందువులలో నీయనను బోలినవా రెవరును లేరనియు తన పీఠముపైఁ గూర్చుండుటకుఁ దగినవాఁడనియు వ్రాసిచ్చిరి. చెన్నపురి రాజధానిలో

ఈనాముల విచారణసభ యేర్పరుపఁబడినప్పుడు అందలి యగ్రాసనాధిపతులగు జార్జి నోబిల్ టెయిలర్ దొరవారు అయ్యరుగారికిఁ దన క్రిందియుద్యోగము నొసఁగిరి. రెండుసంవత్సరము లాయుద్యోగములోనుండి తనజిల్లాలో రెండుతాలూకాలకు డిప్యూటీకలెక్టరుగా నియమింపఁబడెను.

తంజావూరుజిల్లా డిప్యూటీకలెక్టరుగా నుండి మిగుల ఖ్యాతిగాంచి మంగుళూరులో ప్రిన్సిపల్ సదరు ఆమీనుగా నియమింపఁబడి మూడు సంవత్సరములు పనిచేసెను. ఆకాలమం దాయన చేసినపని మిగుల శ్లాఘనీయమయినది. ఆయన యొక్క రాజకార్య నిర్వహణ నైపుణికి మెచ్చి మదరాసు పట్టణమునకు "నగర దండనాయకుని"గా నేర్పరచిరి. తరువాత మదరాసుస్మాల్ కాజ్ కోర్టుకు న్యాయాధిపతిగా నియమింపఁబడి తన శక్తిసామర్థ్యములను విద్యానైపుణిని బయల్పరచి దొరతనమువారిచే మిగుల మెప్పునొంది ఆకాలమందు ౧౮౭౦వ సంవత్సరపు చట్టమునుబట్టి అయ్యరుగారిని డిస్ట్రిక్టుజడ్జిగా నియమించుటకు దొరతనమువారు నిశ్చయపరచిరి. శ్రీ మహారాజ్ఞీగారి చక్రవర్తిత్వమును ప్రచురించుట కేర్పరుపఁబడిన ఢిల్లీలో జరిగిన దర్బారుకు అయ్యరుగారిని ఆహ్వానము చేసిరి. తిరిగి వచ్చినతరువాత స్మాల్ కాజ కోర్టులో ప్రధానాధిపత్యమునంది యొక సంవత్సరము వరకు పనిచేసిరి. అనంతరము హైకోర్టులో జడ్జీపనికి నియమింపఁబడి నేటివరకును అస్థానమందే యున్నవారు. వారిబుద్ధికుశలతయు, శక్తిసామర్థ్యములును, ప్రపంచమందంతటను తెలిసియేయున్నవి. ఈయన కుమారులగు స్వామినాథ అయ్యర్ గారిప్పుడు హెడ్డు అసిస్టాంటు కలెక్టరుగా నుండి మిగుల ఖ్యాతి గాంచుచున్నారు. శ్రీ ముత్తుస్వామి అయ్యరుగారికి ౧౮౯౩వ సంవత్సరము నవంబరునెల ౨౯వ తేదీని ఇండియాదేశపు గవర్నరు జనరలుగారగు లార్డు లాండ్స్యుడవును ప్రభువుగారు చెన్నపురికి దయచేసినప్పుడు శ్రీ మహారాజ్ఞీ చక్రవర్తినిగారి యనుమతిప్రకారము కె. సి. ఐ. యి పట్టము నొసఁగి మిగుల గౌరవించిరి. ముత్తుస్వామి అయ్యరుగారి వయస్సు ఇప్పటికి అరవై సంవత్సరములు. ఘనతకెక్కిన ఈ మహాపురుషునికి దీర్ఘాయువును ఐశ్వర్యాభివృద్ధియు నొసంగుటకు భగవంతుని సదా ప్రార్థించుచున్నాము.

దాదాభాయి నౌరోజీ యమ్. పి.

ఆంగ్లేయ రాజ్యపరిపాలన సంఘసభలోని హిందూదేశపు ప్రతినిధులలో మొదటివాఁడగు దాదాభాయి నౌరోజీగారు బొంబయినగరములో ౧౮౨౫వ సంవత్సరము సెప్టెంబరు నెల ౪వ తేదిని జననమొందెను. ఆయనతండ్రిగారు పారసీక కులస్థులకు మతగురువు. కుమారునికి నాలుగు సంవత్సరముల ప్రాయములోనే తండ్రి మృతుఁడాయెను. పిల్లవానికి విద్యనేర్పుట మొదలుగాఁగల పనులన్నియు ఘనమయిన యంతరంగము కలిగినట్టియు, బుద్ధికౌశలము గలిగినట్టియు తల్లిగారే జరపవలసి వచ్చెను. తనసహోదరుని సహాయముతో నామె యావజ్జీవము కుమారునికొరకే పాటుపడి, చిన్నవయసునందే ఎలిఫిన్‌స్టన్ శాస్త్రపాఠశాలలోఁ గుమారునిఁ బ్రవేశపెట్టెను. నౌరోజీగారు మిగుల పొట్టిమనిషి. ముఖము సుందరమయినది. తన యుపాధ్యాయులయెడల మిగుల వినయవిధేయతలతో సంచరించుచు వారిదయకుఁ బాత్రుఁడయి నౌరోజీగారు విద్యఁ గరచుచుండెను. కొద్దికాలములోనే శాస్త్రపరీక్షలలోఁ గడతేరి బహుమతుల నందుకొనుచు, విద్యావేతనములు గైకొని గణితశాస్త్రములోను, సృష్టిశాస్త్రము, రసవాదశాస్త్రము, రాజ్యతంత్రశాస్త్రము మొదలగువానిలోను మిగుల మెప్పవడసెను. అప్పటి దినములలో మండలన్యాయస్థానమునకుఁ బ్రధానాధ్యక్షులగు శేటు సర్ ఎర్ స్కెడ్ పెర్రీదొరవారు విద్యావిషయ పరిపాలనా సంఘమునకుఁగూడ నధ్యక్షులుగా నుండినందున నౌరోజీగారి బుద్ధికుశలతకు మెచ్చి ఆయనను న్యాయవాదిపరీక్షకై చదువుటకొరకు ఇంగ్లాండునకు పంపవలసినదనియు కావలసిన వ్యయములలో సగభాగము తామిచ్చెదమనియు సెలవొసంగిరి. కాని క్రీస్తుమతములో చేరునేమోయని భయపడి పారసీకులందరును అందులకియ్యకొనరైరి.

తరువాత కొద్దికాలమునకుఁ బాఠశాలలో నీయన కుపాధ్యాయపద మొసఁగిరి. శీఘ్రకాలములోనే సహాయోపాధ్యాయపదము నందుకొని వెంటనే గణితశాస్త్రములోను సృష్టిసంబంధమైన శాస్త్రములోను పండితుఁడుగా నియమింపఁబడెను. ఈదేశస్థులలో శాస్త్రపాఠశాలలో నట్టిపదము నందుకొనిన వారిలో నీయనయే మొదటివాఁడు. దేశాభివృద్ధికై తనయభిప్రాయములను వెల్లడిచేయుటకొరకు ౧౮౫౧ సంవత్సరములో "రస్తుగఫ్తార్" అనువారపత్రికను బ్రచురించి ప్రకటింపమొదలు పెట్టెను.

[సశేషము.]

ఆచంట- సుందరరామయ్య.

ప్ర భా వ తీ ప్ర ద్యు మ్న ము.(౨౭౮-పుట శేషము.)

చ తు ర్థా శ్వా స ము.

క॥ శ్రీరుచిరతరుఁడు విమలా।చార ధురంధరుఁడు సుకవిసముదయగోష్ఠీ।
సారస్యపరుఁడు పింగలి। సూరన యమరార్యవరుఁడు సురగురుఁడు క్షితిన్॥ ౧॥

వ॥ ఆరామపత్త్రిరైన కుమారోత్తముండు నన్నుంజూచి యో చిలుకలకులభూషణంబ నాకు నీవలనయ్యెడు ప్రయోజనంబు విను మా వజ్రపురంబున శుచిముఖి యను రాజహంసి గలదు దానినరసి యొక్క లేఖ యందింపవలయుననియె నేనతని యతి దైన్యాతిభారంబు భావించి కారుణ్యపరవశత్వంబు నొందినదాననై తక్కిన యోగాములు లెక్కసేయక యాకమ్మహంసి కింతియకదాయని కొంచెఁబోయిన నెంతతప్పు వాటిల్లెడుననుతలంపున నియ్యకొని యయ్యాకు పత్త్రంబులోనలి నంబుగాఁ గట్టించుకొనివచ్చి యిప్పుడప్పుడ్పుడోఁటలోని కొలంకులు కలహంస కుల కలకలాకులంబు లగుటయుఁ దత్కన్యకా పరిచయంబున నున్న నిన్నుఁ బరికించి॥ ౨॥

సీ॥ ఇచట శుచిముఖియను హంసి యాగడ్డయొక।
కొంతదూరమునా యంచు నక్కజమునందు॥
నాయ్యనిలిచితి నంతనె యరిని దగులు।
గొంటి లోనైతి నీపాట్లకున్న రాళి॥ ౩॥

వ॥ అని చెప్పుటయు॥ ౪॥

క॥ తనకార్యమయదియగుటకు। వనయము ముద మొదవ మదినయకఁది యిదినోటిం।
గిన యది యింతియ కావల।యును బత్రిక చందమింతయొనరునె యనుచున్॥ ౫॥

వ॥ కావున నింక నీపత్త్రికాప్రసంగంబు నీస్మారంబుగాఁ బోనాడి ప్రసంగాంతరంబున మఱపించి విడిచెదనని హంసి చిలుకకిట్లనియె॥ ౬॥

సీ॥ పతికిఁ జేరవ్రాసి పత్రికయునిపెడు। నట్టివాఁడు భ్రాంతుఁడగుట ధ్రువము।
నాకతండనిపిన యాకమ్మ యెట్లుండె। నేమిమిగుల నారసీయేలయడుగ॥ ౭॥

క॥ నీవాపురికేని మొదలం। బోవం బనియేమి చెప్పుము యథార్థముగా।
నావుడును నీళ్ళనవులుచు। నావిహగము చెప్పఁ గొంక నంచయు దానిన్॥ ౮॥

సీ॥ వినియుఁబట్టియొండు వెంటఁక నీకడిగెనే। యర్థమిందుఁగలదో యనుతలఁపున।
జడియకడియుఁజత్తు సరిపోదు మాటప।ట్టీక చెప్పననుచు నీఁకనుండె॥ ౯॥

గీ॥ నవనిధానములును దవిలి యిచ్చిననైన। మెడలమీఁదఁ గత్తియిడిననైనఁ।
జాలరు ఘనచరితు లేలినవారి ర।హస్యభంగమునకు ననుమతింప॥ ౧౦॥

వ॥ హంసియు దానికడిగినమాట పట్టిచ్చె నదియు నిట్లని చెప్పె॥ ౧౧॥

క॥ వినుము వజ్రనాభుతమ్ముఁడు। సునాభుఁడను ఘోరరాక్షసుండు గలఁడు త।
త్తనయలు గలరిద్దఱు సౌభ।గ్యున నధికలు చంద్రవతియు గుణవతియనఁగన్॥ ౧౨

చ॥ అతఁడొకనాఁడు నారదు విహారవశంబున నాత్మ సత్సభా।
గతుఁడగు వాని సద్వినయ గౌరవపూజలఁ దన్పి సౌవిద।
ప్రతతులఁగూర్చి లోపలికిఁ బంచెను దేవులు నక్కుమారికా।
ద్వితయము మ్రొక్కి రాతనికి దీవనలందుటకై వినీతితోన్॥ ౧౩॥

సీ॥ ఇవ్విధమ్మున నమ్మునీశ్వరుఁ బూజించి యతని యాశీర్వాద మందుటకును।
దన యంతిపురమువారిని సునాభుఁడు నియమించి పంపినఁ బరమేష్ఠిసుతుని।
వారును వివిధోపచార పూజలచేత సంతుష్టుఁ జేయుచోఁ జంద్రవతియు।
గుణవతియును భక్తిఁ బ్రణమిల్లఁ బతిమనోవల్లభలై పుత్రవతులరగుఁడు।
నొప్పఁడనుచును దీవించె నప్పుడచటి। దాదులో మునివర్య యీతలిరుబోండ్ల।
కధిపులెవ్వారు వారల నానతిండు। నావుడును గొంత చింతించి నారదుండు॥ ౧౪॥

మత్తకోకిల॥ వీరికిద్దఱికిం గ్రమంబున విస్ఫురద్గుణ శోభితు।
ల్ద్వారకానగరాశ్రయు ల్యదువంశజా ల్గదసాంబుల।
న్స్వామినాథులు గాఁగలారని వారికానతి యిచ్చె న।
న్నారదోక్తికి వారు చిత్తమున స్విచారము సంధిలన్॥ ౧౫॥

గీ॥ కుడిచికూర్చుండి వెతఁ దెచ్చుకొంటిమొకటి। యెన్న నెక్కడి ద్వారక యెక్కడిగద।
సాంబులివి విన్నఁ బెనుచేటు స్వామిచేత। నసురులకుఁ బగ కీడఁటయాపురంబు॥ ౧౬

చ॥ అనితమలోనఁ దారడఁచి రాపలుకెందును సుబ్బకుండ న।
ద్దనుజవరేణ్యకన్యకలు తాపసవాక్యము విన్నయాదిగా।
మనమునఁ గూర్మి హెచ్చి నియమంబులు నోములు దానధర్మ వ।
ర్తనలుఁ గరంబు సల్పుదురు తద్గద సాంబశుభంబె కోరుచున్॥ ౧౭॥

వ॥ క్రమమున భోగయోగ్యమగు ప్రాయమునిండుచు రాఁగభర్తృ సం।
గమన మనోరథంబు నతిగాఢముగాఁగఁ జిత్తప్రవృత్తి లా।
భముఁ గడుదవ్వుగా నలసి బాలికలిద్దఱు తద్దయున్ గత।
క్షమఁ గుసుమాస్త్రబాణములఁ గాంతిరొ చిక్కఁగఁ జిక్కి రేమనన్॥ ౧౮॥

ఉ॥ అచ్చపలాక్షులిద్దఱును నర్మిలిఁ బెంచియుఁ బల్కఁ నేర్పియున్।
ముచ్చటకాపుగాఁ దమ వినోదపు నెచ్చెలిగా ననన్గదున్।

మచ్చికఁ జూతు రాసముల మన్ననకుం దగఁ బ్రియ్యపక్రియా।
సచ్చరితంబుఁ జూపఁగ నజస్రము నేరుపు గోరుచుండుదుర్॥ ౧౯॥

క॥ కావున వారల యుప్పటి। భావజశరపీడఁ జూచి భామినులారా।
మీవల్లభుల శుభస్థితి। నావెరవునఁ దెలిసివత్తు నమ్ముఁడు మదిలోన్॥ ౨౦॥

గీ॥ మఱియు నప్పటికొలఁదిని మంతనముగఁ। జేరి మీకోర్కిఁ జెప్పవచ్చినను జెప్పి।
మాఱుమాటయేఁ దెచ్చెద మానసముల। నన్యచింతలుమాని యన్ననుపుఁడనుచు॥

వ॥ ఏను మద్వీరహాసహాత్వంబునం జేసి వార లనుపంజాలక యనుమానించినను మానక యపుడ కదలి ద్వారకాపురంబునకరిగి నా చేతనైనపాటిగ మనకార్యంబు సాధించుకొని తిరిగి వచ్చునప్పు డాలేఖ యట్లు ప్రాప్తంబయ్యెఁ దత్ప్రకారంబును వినిపించిరి యన్నఁ బ్రభావతిచూచి గుఱుతెఱిఁగనేని చంద్రవతి గుణవతులకు నేమి కొఱఁగామి సంఘటిల్లునోయని తలంకెద నవ్వంతలకు మత్పునర్దర్శనంబునకై మితిపెట్టిన దినంబు నేఁడ కావున నెంతవంతం బొరలుచున్నవారో వారికిం బొడసూపవలయు నన్న నవి యనుగ్రహింపుము॥ ౨౧॥

గీ॥ ఘనపయోవృష్టికై నిజాతకములుపోలెఁ। గొమరువెన్నెలకును జకోరములుపోలె।
భాస్కరోదయమునకు నబ్జములుపోలె। నెదురుచూతురు నారాక కిందుముఖులు॥

వ॥ అనుటయు॥ ౨౨॥

గీ॥ ఏను నిన్నువిడువ కిట్లువచ్చెదనీవు। చెప్పినంతపట్టు నప్పడఁతులఁ।
బిలిచినా రెదుటను గలదనిపించిన। విదుతు మనుపకార వృత్తి దెలిపి॥ ౨౩॥

క॥ అనవుడు నట్లన కాని। మ్మనుచుఁ దదాక్రాంతమూర్తి యగుచు నపెసఁ దా।
జని చిలుక కెళవులరయుచు। సునాభకన్యలువసించు శుద్ధాంతమునన్॥ ౨౪॥

క॥ ఒకసౌధ విటంక మత।ల్లికమాటుగ వ్రాలిలాఁతి లేమ లచటఁ జే।
రికఁ బోలయకుండ నారసి। యకలంక స్వరతఁ బిలిచె నా కన్నియలన్॥ ౨౫॥

క॥ పిలుచుటయు వారలిది మన। చిలుక యెలుంగనుచు నుల్లసిల్లి రపుడు పో।
నులనూఁదు కప్పురపుఁ జలు।వలఁబోని విరాళియలఁతవడినదితీర్పన్॥ ౨౬॥

గీ॥ అట్లు సంతసిల్లి యతిసంభ్రమంబున। నరుగుదెంచి హంసి కావృతముగ।
చిలుక తెఱఁగుఁ జూచి వెలవెలఁబాఱఁద। ద్భయనివృత్తిగాఁగఁ బలికెఁ జిలుక॥

క॥ నినుఁ బంపినవారికి నీ।కును హితమెయ్యెనర్థుఁ బ్రాతికూల్యం బొకప।
ట్టునఁ జేయననుచు నిదినా।కు నిజము చేసినది మీరు కొంకకుఁడు మదిన్॥ ౨౭॥

వ॥ అని తనకును దానికిం బ్రాపించిన సంబంధంబు తెఱంగునుం దాను మాటపట్టు పుచ్చుకొని తన కార్యరహస్యంబుఁ దెలుపుటయుం దెలిపి యేను మీదాన నగుట

మీచేత వెళ్ళనాడించుకొని మీకుపకారం బెక్కించి విడుచుటకు వచ్చినదని చెప్పి
తత్ప్రార్థనావశీకృత హృదయయగు హంసిచేత విడువంబడి యేనుబోయిన
కార్యంబు వివరించెదనని వారల పేరుపేరం జెప్పుగ్రుచ్చి యిట్లనియె॥ ౩౦॥

గీ॥ చంద్రవతి నీప్రాణేశుఁ డింద్రనిభుఁడు।
గదుఁడు ద్వారకనున్నాఁడు ముదముతోడ।
గుణవతీ నీప్రియుఁడు సాద్గుణ్యరాశి।
తనరుచున్నాఁడు సాంబుఁ డెంతయు శుభమున॥ ౩౧॥

క॥ ప్రకటిత చాతురి నారా।జకుమారులతోడ నుచితసమయముల న్మ।
చ్చిక చేసితి నేఁగ్రక్కున। నాకఁదెలుఁగక యుండ నాకనియొద్దకుఁజనుచున్॥ ౩౨

క॥ విదితము చేసితి మీమీ। హృదయేశులకంత మీయభీష్టము తెలుఁగన్।
ముదమంతయుఁ దెలిపితిమీ। బ్రదుకుల తమకేక్రైక పర్యంతతయున్॥ ౩౩॥

గీ॥ వారు నేయుపాయములను వదలక వరి।యించువారైరి మిమ్ము మీచింతలోన।
ధృతివదలఁ తీరే నాత్మహాతియకాక। పతిహనన పాతకముఁ గల్గఁబల్కిరవుడు॥

సీ॥ అనిచెప్పుటయువిని యాకన్యకలు గరంబులఁ గర్ణయుగళంబు మూసికొనుచుఁ।
దమకంతరేలగుఁ దాము దీర్ఘాయురన్వితు లగుదురుగాక యువ్విరోగ।
వనరాశినేమును మునుఁగక తమమాట యాస చెన్నైప్పగా నచలమైన।
తాల్మినీఁదుచునుండె దమతమ కన్నదీయ ప్రాణసంరక్షయందుఁ దగిన।
శ్రీవమాభాగ్యవశమునఁదోఁచుదాఁక। నోర్చుటయ కాక తమకింపయుక్తమగునె।
యనిపలికి యూరకుండిన నంచచెలువ। వారికిట్లను సముచితవాక్యసరణి॥ ౩౫॥

క॥ మీపతులిట వచ్చుట కుచి।తోపాయము మిగులఁదవయ కొక్కటితగ నే।
నాపాదించెద మీరలు। నాపై దయమునువరుఁడు మనంబులయందున్॥ ౩౬॥

వ॥ ఏను ప్రభావతికిఁ బ్రాణసఖినై యుండుదుఁగావున నాచెలువ పనుపున నీదిలుక
నిట్లు వగులుకొని వచ్చితి నిది నిమిత్తంబుగానైన మీతోడి మైత్రి దొరకెనింక
నిక్కడ మిక్కిలిం దడయఁదగదు పోయివచ్చెద నచ్చట నిచ్చటి రహస్యంబు
తెలివోవ నేక తగినయుత్తరంబిచ్చి కప్పివుచ్చెద నిచ్చలంపు మనంబుల నుండుండని
పలికి యామాటల కత్యంత సంతుష్టాంతరంగలగు నాయంగనల వీడ్కొని వజ్ర
నాభ తనయకడకు నరుగుదెంచి యిట్లనియె॥ ౩౭॥

క॥ చెలువా నీసౌభాగ్యవు। విలసనమకటమ్మ రొుచటపీఠించిన న।
ర్మిలి నీపతి నీకై చిం।తిలియనిపిన శేఖ యటకఁదే తెలియంగన్॥ ౩౮॥

వ॥ అనిన నక్కన్యకారత్నంబు నవ్వుచు నిట్లనియె॥ ౩౯॥

క॥ అడుగఁగవలసినయది యే । నడుగుము విశదముగ మొదల నాచిలుకరొ రెం ।
క్కడిది యిటఁ జేకఱే టికి । విడిచితి నీకడుపుకొంద విత్తుగ హంసీ॥ ౪౦॥
వ॥ అనుటయు శుచిముఖి యిట్లనియె॥ ౪౧॥
క॥ నీపతి నీకైకొందుచు । నాపేరను లేఖ యనిపినాఁడని యిది యే ।
నాపులుఁగువలనఁ దెలిసె ము । దాపూర్ణత నుచ్చివిడిచి యనిపితి దానిన్॥ ౪౨॥
క॥ మనకిమ్ముచు నతం డని । చిన పత్రిక దొరకె నారులచేఁ బడకిది యే ।
మనకుం బదివేలెట్లుట । చనని మ్మా చిలుక తద్విచారం బేలా॥ ౪౩॥
సీ॥ అనురాగవల్లరిఁ గనుఁగొని యాపత్రిక కార్థ మేమిన్న తెల్లముగఁ గదమ్మ ।
చదువుకొంటి రే యున్న నది తాను జదివినయంతయుఁ జెప్పి నన్నవలఁజనుచ ।
నీకతాననె సె యామాయా ను బలిమిఁ బుచ్చుకొనియె నీపడుచననినపురాళి ।
యటమీఁదఁ దెలియ నాయము కాదుమనకు ననన్యప్రకాశనీయంబులైన ।
ప్రేమభంగులఁ దానేమి వ్రాసె । యనిపినాఁడొకడుక రహస్యంబు గాఁగ ।
నట్టియా కాముకుని కూర్మలతని సతియె । చదువుకొని మోదసంపదఁ బొదలనిమ్ము॥ ౪౪॥
క॥ ఓవనిత లేఖలోనఁ బ్ర । భావతియనఁ బోయి ప్రప్రభాభావతియం ।
చీవికమున వ్రాసిన భాం । త్యాశిష్టం దేమి వ్రాయఁ దమితపుఁ గూర్మిన్॥ ౪౫॥
క॥ తెలుఁగ ద్యోడు నేనపు డీ । తరుణి గుణంబులు నుతింపఁ దానువిరక్తి ।
స్థితునట్లు యుండితోఁ తనె । విరహార్తుఁడ నైతిననుట వివరింపఁ జెపె॥ ౪౬॥
క॥ ప్రాణప్రవాఁడఁట సదృశ । శ్రీయుక్తిఁ దలిర్చు చిత్తవృత్తిని ననఁట యా ।
హా యాతని యాత్మ యిను మె । జా దోమా కులిశంబొ నెఱిచొ యంగక యుదన్॥ ౪౭॥
వ॥ అనియున్నంగాక॥ ౪౮॥
గీ॥ సకలసౌభాగ్యభాగ్య లక్షణగుణైక ।
ఖని ప్రభావతి సిద్ధసంకల్ప గాక ।
యుండునే నిశాస్త్రములిన్ని యును బుధులకుఁ ।
బ్రత్యయానర్హతనువృథాభారమె కావె॥ ౪౯॥
వ॥ అనినఁ బ్రభావతి దానికిట్లనియె॥ ౫౦॥
సీ॥ ఇపుడేమిగంటి నాకెక్కడి సిద్ధసంకల్పత గుమ్మడికాయలోన ।
నావగింజయుఁ బోదు హంసి నాచింతాభరంబులో లేశమాత్రము నుడుగుట ।
గలదె యీవేళకుఁ దలపోసి చూచినఁ దాదృశాశ్చర్య సౌందర్య కోమ ।
లాంగుఁ డవ్విభుఁడు నాకై యెంతయలసెనో యెంతకుందెనో యనునిట్టి వెతయు ।
నాకటితొంటికంటె విశేషమొదవె నేఁడు । దీనిఁ దరియింప నికనెద్ది తెరువు చెపుమ ।

యసురపతియొల్లఁడాతఁ డల్లుఁడవను। పురమితనియాజ్ఞ లేకెట్లుఁ జొరఁగరాదు॥

వ॥ అంతట యా శుచిముఖి ప్రభావతి కిట్లనియె నో పుష్పబోఁడి నీపలికిన యంతయుం దప్పదు నీవిభుని రాకకు నాక నిరోధియను మతి సాధించుటకు నుపాయం బొక్కటి గలదు దాని నేన యెఱుంగుదు నీకు ననువైన సమయంబున నన్ను సరసకథాకథన ప్రవీణయనియును సకలవిద్యా పారీణయనియును బ్రభువుల నుబుసుపుచ్చి మెచ్చింపనేర్చునదనియును నిచ్చకు వచ్చునట్లుగా భవజ్జనకునకుం జెప్పి సమ్ముఖంబునకు రప్పించుకొను నట్లుగాఁ జేయు మటమీఁదటి కార్యంబునకు దైవంబుగలదు పోయివచ్చెద నిప్పటికిఁ గొలంకుల నుండెదఁ జూమీ మాటవడిన పిలిపింతుగాని యనుచు వారిద్దఱు వీడ్కొని నిజేచ్ఛం జనియెఁ ప్రభావతియు సఖీసహితయై గృహంబున కరిగె నంత నక్కాంత యొక్కసమయంబున॥ ౫౨॥

చ॥ వెలుపలికొల్వు వీడ్కొలిపి విశ్రుత తేజుఁడు వజ్రనాభుఁ డిం।
పలరఁగ రాణివాసమున నాడెడిపాడెడి పువ్వుబోండ్ల సే।
వలు గొనుచుండఁ జేరి తగు రత్ననాపృచ్ఛఁ దన్నతండు వ।
త్సలతయు గౌరవంబు వెదచల్లెడు మాటల నాదరింపఁగన్॥ ౫౩॥

వ॥ తదీయ రత్నసింహాసన సమీపంబునఁ బ్రవర్తిల్లుచు నల్లన ప్రసంగంబు నిగిచి సవినయ మధురభాషణంబుల నిట్లనియె॥ ౫౪॥

క॥ మన బొడ్డుంచావులలో। ననుదినముఁ జరించు నంచలం దొకహంసం।
గన రేమిచెప్పఁ దండ్రీ। కనివిని నే నెంచునెఱుఁగ గనివిద్యలకున్॥ ౫౫॥

చ॥ శుచిముఖియండ్రు దానిని వచోనిపుణత్వమునందు సత్కథా।
రచనలయందు నీతివిదురత్వమునందు బహుశ్రవావలో।
కచణతయందు నెందు సరిగానము దానికి వేయునేల దా।
ని చతురతావిశేషములు నీవ కనన్వలయు న్మహాత్మకా॥ ౫౬॥

గీ॥ అనుడు నాదైత్యపతి తనయనుం గనుంగొనుచు। మాటలో కముద్దుసేయుచు బోటిఁబనిచి।
యమ్మరప్పించవే చూత మమ్మరాళి। నని యెనింతియు రప్పించె హంసి నపుడు॥

వ॥ రప్పించి ముందటనిడుకొని శుచిముఖీ నీదు విద్యావిలాసంబు విన్నవించిన నయ్య వినవలయునని వేడుకపడుచున్నవాఁడు శాస్త్రప్రసంగంబు సేయుమనిన నదియును॥ ౫౭॥

క॥ వీనులకు సుధారసముల। సోనలువర్షించు మృదుల సుస్వరఫణితిం।
దానిట్టటు గ్రుక్కక పని। లేని పునఃపదములిడక లీలవలిర్చన్॥ ౫౮॥

శా॥ కాణాదంబును గౌతమీయమును సాంఖ్యంబున్ భుజంగాగ్రణీ।

వాణీమార్గము జైమినీయమతముఁ వ్యాసోక్తశాస్త్రంబున।
ల్కాణించెం గడుఁ బూర్వపక్షములు ప్రోత్కంఠించుచున్నెంచి యు।
క్షీణప్రౌఢిఁ దిరస్కరింపుచుఁ దుదన్ సిద్ధాంతము ల్నిల్పుచున్॥ ౭౦॥

మ॥ స్వమతప్రౌఢి దృఢానుమానముల సంస్థాపించు నేవేళ నా।
ద్విమతంబప్పుడు వానివానికి నుపాధి గ్రస్తతావ్యాప్తి భం।
గముఁ బ్రాసేక సమానమానంబులు వెసం గల్పించుఁ దానన్యశా।
స్త్ర మతస్థాపనవేళ నవ్విహగి దైన్యశ్లేష్మఁ దోహలాయనన్॥ ౭౧॥

వ॥ మఱియును॥ ౭౨॥

గీ॥ కావ్య నాటకాలంకార గాన మదన। శాస్త్ర పరిచయ మహిమంబు చాల పాద।
భామినీమణి నెరపె నుద్దామపటిమ। నాయసురభర్త మెచ్చి పురేయనంగ॥ ౭౩॥

వ॥ అంత నద్దనుజనాయకుండు శుచిముఖిముఖంబు నవలోకించి నీవును నాదిగంతచారిణివి నీకనిన యద్భుతంబు లేమేనియుం గలిగిన నెఱింగింపు మనవుడు నాయంచ యించుక విచారించుట యభినయించి యిట్లనియె॥ ౭౪॥

గీ॥ కనిన చోద్యంబు లెన్నియో గలవు వాని। నేమి చెప్పుదు నందులో నెల్ల నాకు।
నతివిచిత్రమై తోఁచిన యది నిశాచ।రాధిప వచింతు నొక్కటి యవధరింపు॥ ౭౫॥

గీ॥ నటుఁడొకండు భద్రనాముండు మున్నొక్క। చోటఁ దాపససభ నాటనేర్పు।
వలన మెచ్చఁజేసె వరముగా నత్యద్భుతంపు నాట్యపటిమ పెంపువడసి॥ ౭౬॥

సీ॥ ఏడుదీవులఁ జరియింపుచు నున్నవాఁడని చెప్పి యతని నాట్యములవేళఁ।
గలయట్టి యద్భుతంబులు సర్వమును సవిస్తరముగ వినిపింప దానవేంద్రుఁ।
డాశ్చర్య కౌతుకాయత్తాత్ముఁడగుచు నేనును గొంతకొంత యాతని నెఱుంగు।
విని చూడవలయు నన్వేడుక నుండుదు నీవు ప్రవీణ వన్నిటను హంసి।
యానటుని నిచ్చటికిఁ దెచ్చితేని మెచ్చు। గలదు నీకని ప్రేమతోఁ బలికె నదియు।
నట్లచేసెదనని దనుజాధినాథు। వీడ్కొని ప్రభావతిని జూచి వినయమొప్ప॥ ౭౭॥

ఉత్సాహ॥ అని వచించె ముదంబుతోడ నమ్మ పోయివత్తు నా।
యనుడు నదియుఁ గొన్నియవ్వగు లమఱ నేగుదేర నో।
వనరుహాక్షి యింతయు స్వవత్ప్రియార్థమే సుమీ।
మనమునందు నిది యెఱింగి మైత్రి మఱవకుండుమీ॥ ౭౮॥

వ॥ అనుచు గూఢవృత్తిఁ దదిష్టసాధనపరత సూచించి యనిపించుకొని ద్వారకానగరంబునకుం బోయి తాను వజ్రనాభుచేత భద్రనామధేయ నటునిం దోడ్కొని తెచ్చుటకు నియుక్తయగుట కృష్ణున కెఱింగించి వజ్రనాభానుజుండగు సునాభుని

కూఁతులు గద సాంబులకు భార్యలు గాఁగలరని నారదవచనంబుల కలిమిచెప్పి ప్రద్యుమ్ననకు నసురజయ సాహాయ్యకంబు నడుప గద సాంబు లరుగువారని నిశ్చయించిన యాచక్రధరుని నిశ్చయంబు లివి యని తదీయశాసనంబున వాసవునకు విన్నవింప దివంబునకుం జనుచుం బ్రద్యుమ్నునింటి కరిగి యప్పుడతండు ప్రభావతీ వియోగతాపాతిభారంబున నుసురుసురగుచు మిగులనాఁగిలి తదుదంతచింతంజేసి నిజాగమనంబ కోరుచున్నవాఁడు గావున నతనిచేత నతిమాత్రాదర గౌరవంబు వడసి యేకతంబున నతనితోడ॥ ౬౯॥

సీ॥ ఒకచిల్క చేతఁ బత్రిక యంపితే నాకు ననిచిలి నదినీకు నందెనొక్కొ।
యనుచు బెవ్వరిఁగూర్చి యదివారికిని జేర నాయింతికి శుభంబె హంసరమణి।
నాలేఖయందుఁగల నామాటయనవచ్చు మున్నట్టి కౌఁదవరా మూలమెద్ది।
పత్రిక కదు దైత్యపతి నీవు పంచుటెట్లాకాంతపై నంతహాళికలిమి।
నాసతియు భవద్విరహాగ్ని నంతగుందె। నన్ను నెఱుఁగుటయెట్లు మున్నాంఛసేయ।
శివలిఖించియిచ్చినది నీచెలువు దాని। కేమిటికినిచ్చె వరుఁడు నీకేతఁ జనుచు॥ ౭౦॥

ఉ॥ అనుచు న్నాటకుమాటగా వరుసతో హంసీకులోత్తంస మా।
తనికిం దైత్యతనూజకోర్కి దెలుఁగుం దన్మూలముం జెప్పి యి।
ట్లను నే నీకిది నాఁడె తెల్పుటకుఁ గాదా చేసితిన్నాలఁ డ।
ద్ఘనశోభాస్తుతి నీవాకించుకయుఁ జిత్తంబీమిఁ జాలించితీ॥ ౭౧॥

వ॥ ఆప్రభావతి నన్న నత్యంత ప్రియసఖింగా నడుపుకొన్నది గావున దానిగుట్టించుకయు నే నెఱుంగనియది లేదు కనియు వినియు సమస్తంబు నాకళించినదాన నని యతనికి భవానీ కృపానుగ్రహంబతి ప్రకారంబు సకలంబునుం దెలిపి యిట్లనియె॥ ౭౨॥

చ॥ భవదమలాకృతిప్రతిమఁ బర్వినయప్పుడు చూపుక్రమ్మఱన్।
దివఁగదలింపరాక సుదతి స్థగితచేష్టితఁ జేసెనోయదు।
ప్రవరుఁడ యేమిచెప్పుదును రాగకుతూహల విస్మయాతి గా।
రవమున నెంతయ్రేఁగగుచు రాపడియుండెనొ కాని యత్తఱిన్॥ ౭౩

చ॥ కొసరకచూపుచేతఁ గడుఁగ్రోలిన నీచెలువంబు చెల్వ మా।
నసమున నెంత మిక్కిలి ఘనంబుగ హత్తెనొ కాని యప్పుడో।
శశికళికావతంస యమరత్నము కాకర కాయరీతిఁ గాఁ।
కిసలయపాణి చన్నుఁగవ క్రేవ గగుర్పొడిచెం బోరిఁబోరిన్॥ ౭౪॥ [సశేషము.]

పింగళి. సూరన్న.

సంఘమునందాచార సంస్కరణ సమాజమును దానియుద్దేశమును.

[౨౮౦-పుట శేషము.]

కూర్చుండుటకైనను నేరని చిన్నబాలికలను తల్లులు తమవడిలో నుంచుకొని వివాహకాలమునందు పీటలపయిని గూర్చుండియు, వరుఁడు అతిబాలుఁడయినచో సూత్రధారణము చేయనేరకుండుటచే సాధారణముగా పురోహితునిచేతనే సూత్రధారణము చేయించియు వివాహములను జేయుచున్నారు. పరస్పరానుమతి లేకపోవుటటుండఁగా వివాహమన్ననైన నేమియో యెఱుఁగని చిన్నపిల్లలకు వివాహము చేయ తలపెట్టుటకంటె వేఱు నష్టదాయకమగు కార్యముండదు. సౌఖ్యమునకుఁగాని కష్టమునకుఁగాని భార్యాభర్తలు పాత్రులగుదురు గాని తల్లిదండ్రులు చెప్పుటకిని కానేరరు. భార్యాభర్త లొండొరులుగూడి చేసికొను సమాధానమే వివాహమన్న మాట మఱచి కన్యావరుల తల్లిదండ్రులు తమలోఁ జేసికొను నొడంబడికయే వివాహముగా నెంచుచున్నారు. తమ పిల్లల క్షేమము నించుకయినను విచారింపక తల్లిదండ్రులు చేయువివాహము లెట్లు తమపిల్లలకు సౌఖ్యము నియ్యఁగలుగు?

వేదములు, నిరుక్తము మొదలగు వానిఁబట్టి వివాహము కాఁబోవు కన్యక వివాహమారంభమయినది మొదలు నాలుగవదినము రాత్రి భర్తతో శరీర సంయోగముఁ జేయు యోగ్యతగలదిగా నుండవలయునని చెప్పఁబడియున్నది; కాని అతిబాల్య వివాహము కర్తవ్యమని యెచ్చటను జెప్పఁబడి యుండలేదు. మఱియు సుశ్రుతము నందు:—

శ్లో॥ బాలేతి గీయతే నారీ యావద్వర్షాణి షోడశ।
ద్వాత్రింశ ద్వర్ష పర్యంతం తరుణీ తదనంతరం॥

అని స్త్రీలు పదునాఱు సంవత్సరముల వఱకును బాలికలుగానే గణింపఁబడుదురనియు తరువాత ముప్పదిరెండు సంవత్సరముల వఱకు యౌవనవయస్కలగు తరుణులుగా గణింపఁబడుదురనియుఁ జెప్పఁబడి యున్నది. పైగ్రంథమునందే:—

శ్లో॥ ఊనషోడశవర్షాయా మప్రాప్త పంచవింశతిః।
యద్యాధత్తే పుమాంగర్భం కుక్షిస్థస్స విద్యతే॥
జాయతోవా న చిరంజీవే జ్జీవేద్వా దుర్బలేంద్రియః॥

అని యిరువదియైదు సంవత్సరములకు లోఁబు వయస్సుగల పురుషునివలన పదునాఱు సంవత్సరములకు లోపు వయస్సుగల స్త్రీ గర్భము ధరించినచో నాశిశువు గర్భము నందే హరించుననియు, ఒకవేళ ప్రసవమయినను శిశువు దీర్ఘాయువు గలిగియుండక దుర్బలముగా నుండుననియుఁ జెప్పఁబడియున్నది. మనపూర్వులకంటె మనము దుర్బలులముగను, అల్పాయుర్దాయము గలవారముగను, బుద్ధిమాంద్యులముగను నుండుటకు అతిబాల్యవివాహములే కారణభూతమని దృఢముగా నమ్మవలయును. మనుస్మృతి యందు:—

శ్లో॥ త్రీణివర్షాణ్యుదీక్షేత కుమార్యృతుమతీసతీ।
ఊర్ధ్వంతుకాలా దేతస్మా ద్విందేత సదృశంపతిం॥
శ్లో॥ అదీయమానాభర్తార మధిగచ్ఛే ద్యదిస్వయః।
నైనఃకించి దవాప్నోతి నచయం సాధిగచ్ఛతి॥

అని స్త్రీ సమర్తాడినవెనుక మూఁడుసంవత్సరముల వఱకును వివాహమాడక పెద్దల యాజ్ఞకొఱకయి వేచియుండవలయు ననియు తరువాత నాలుగవ సంవత్సరమునందు విధ్యుక్తముగా తాను కోరినవరుని వివాహమాడవచ్చుననియు, అందువలన అస్త్రీకిఁ గాని అట్టిస్త్రీని వివాహమాడిన వరునకుఁగాని యేవిధమయిన పాతకమును సంభవింపనేరదనియుఁ జెప్పఁబడియున్నది. దీనినిబట్టి యోచింపఁగా స్త్రీలకు ఋతుమతులయినతరువాతను గూడ వివాహము శాస్త్రసమ్మతమని మనువుయొక్క అభిప్రాయమని తోచుచున్నది.

అసుఖ బీజంబును, అసంతుష్టిమూలంబును, పరస్పర విరోధాది శాఖా సహస్రంబును గల అతిబాల్యవివాహ దురాచార మహా విషవృక్షము వ్యభిచా రాత్మహత్యాది రూపంబున పూఁవుపూచి, అనేక కష్టారిష్ట దాయకంబులగు ఫలములనిచ్చుచున్నది.

అమితవ్యయమునకు లోనై రొక్కపువడ్డికి ఋణములుచేసి తమపిల్లలను అప్పుల పాలుచేసి, వారిసుఖము చెఱచి విద్యాభివృద్ధి నడఁచి తమకుటుంబములయం దన్యోన్య కలహములను ప్రేరేపించి తమపిల్లల కతిబాల్య వివాహములుచేయుటచేత సంరక్షకులనేకవిధముల నష్టములనే కల్పించుచున్నారుగాని యించుకయినను లాభము చేయుచుండుట లేదు. మనదేశమునందు ప్రస్తుతము బాలవితంతువులసంఖ్య హెచ్చుటకు అతిబాల్యవివాహములే మొదటికారణము. తల్లిదండ్రులు తమ వినోదార్థమయి చేయు బొమ్మలపెండ్లిండ్లు యుక్తవయస్సుఁ జెందినవెనుక భార్యాభర్తల నెట్లు సుఖసంతృప్తులనుగాఁ జేయఁగలుగును?

యుక్తవయస్సు చెంది ఋతుమతులయినతరువాత స్త్రీలకు వివాహముచేయు నాచారముగల బ్రాహ్మణేతర జాతులవారు గూడ బ్రాహ్మణులను జూచి వారి ననుకరించవలయునని తాముగూడ ఈదురాచారము ననుష్ఠించుచున్నారు. అతిబాల్య వివాహములు విద్యాభివృద్ధి నడఁచి, యభివృద్ధినొందవలసిన తరుణ వయస్సునందే బాలురకు సంసారభారము తగిలించి యించుకయినను అభివృద్ధినొందుటకు చోటియ్యకున్నవి. అతిబాల్యదశయందు వివాహమయినవారిలో వెయ్యింటనొక్కరైనను తమకు వివాహమువలన సంపూర్ణ సౌఖ్యము గలుగుచున్నదని చెప్పి అట్టి బాల్యా

వస్థయందు వివాహమయినందులకు విచారింపకుండనివారుందురని నేను నమ్మఁజాలను. చిరకాలమునుండి వాడుకలోనున్న యీదురాచారము నొక్కసారిగా వదలి తమ పిల్లలకు సంపూర్ణవయస్సు వచ్చినపిమ్మట వివాహములు చేయఁగలుగుట యంతగా సులభసాధ్యము కాదు. వేదశాస్త్రములకంటెను శ్రుతిస్మృతులకంటెను ఆచారమే యెక్కువ బలీయముగా నుండును. నీతిశాస్త్రము లెన్ని యెట్లు బోధించుచున్నను జనులు ఆచారమును ఒక్కసారిగా మానఁజాలరు. కాఁబట్టి పది సంవత్సరములకు లోపు బాలికలకును పదునాలుగు సంవత్సరములకు లోపు బాలురకును వివాహము చేయక, బాలికలకు పదునాలుగు సంవత్సరములకు లోపునను బాలురకు పదునెనిమిది సంవత్సరములకు లోపునను వివాహము సంపూర్తి చేయకుండుట కేర్పరుచుకొనవలయును. ప్రస్తుత మిట్లు మార్చినచో నేవిధమయిన బాధలును గలుగనేరవు. ఆచారము లందఱును జేరి యెట్లుమార్చిన నట్లే మాఱునని పైనే చెప్పియున్నాఁడను. కావున దేశాభివృద్ధిఁ గోరువారందఱును అతిబాల్యవివాహములు నష్టదాయకములని గుర్తెఱిఁగి సాధ్యమగునంతవఱకీదురాచారము నడఁగఁద్రొక్కి తమపిల్లలను సుఖసంతృప్తులనుగాఁ జేయుదురని నమ్ముచున్నాను.

తరువాత చర్చింపఁబడిన యంశములలో వివాహములందు కన్యాశుల్కము పుచ్చుకొను దుష్టాచారమును గుఱించి యోచింతము. ఈదురాచారము ప్రబలి సాధారణముగా బహువివాహములందు జరుగుచునే యున్నది. నిర్దయహృదయులగు తల్లిదండ్రులు వరుని యోగ్యతాయోగ్యతల నించుకయినను విచారింపక తమబాలికలను విశేషద్రవ్యమున కమ్ముచున్నారు. వరుఁడు గ్రుడ్డివాఁడయినను, కుంటివాఁడయినను, వృద్ధుఁడైనను, విద్యాహీనుఁడయిన, రోగార్తుఁడయినను గొంచెమయిన నాలోచింపక దయాదాక్షిణ్యములను తమ హృదయపీఠములనుండి తఱిమి కఠినులై ధనాశాపిశాచప్రేరితులై తమబాలికలకు సంభవించు నష్టములను గొంచెమయినను విచారింపక కన్యాశుల్కము గొని చేయు వివాహము లెట్లు తమబాలికలను సుఖతృప్తులనుగాఁ జేయఁగలుగును? కటికివాఁడు మాంసమును విక్రయించు రీతిని బాలికలను విశేషద్రవ్యమును కన్యాశుల్కముగాఁ గొని వివాహములుచేయు తల్లిదండ్రులు వారికి శత్రులేకాని మిత్రులెన్నటికిని గానేరరు. కన్యాశుల్కముగొని చేయువివాహము నాసురమని వ్యవహరింతురు. ఇది వివాహము లన్నిటిలోను మిక్కిలి నీచముగాఁ దలఁచఁబడును. మఱియు మనుస్మృతియందు:—

శ్లో॥ నకన్యాయాః పితావిద్వాన్ గృహ్ణీయాచ్ఛుల్కమణ్వపి।
గృహ్ణం శుల్కంహి లోభేన స్యాన్నరోపత్యవిక్రయీ॥

అని కన్యకను కన్నతండ్రి తెలివిగలవాఁడయినచో కొంచెమయినను ధనము తీసికొని యియ్యఁగూడదనియు, ఆశచే ధనము తీసికొనినచోఁ గన్యను విక్రయించినవాఁడే యగుచున్నాఁడనియుఁ జెప్పఁబడియున్నది. మఱియు పై గ్రంథమునందే.—

శ్లో॥ ఆదదీత నశూద్రోపి శుల్కం దుహితరం దదత్।
శుల్కంహి గృహ్ణాన్ కురుతే ఛన్నం దుహితృవిక్రయమ్॥

అని శాస్త్రజ్ఞానమెఱుఁగని శూద్రుఁడుగూడ కన్యకకు శుల్కము గ్రహింపరాదనియు, అట్లు శుల్కము గొన్నచో ఆకన్యకను రహస్యమయిన విక్రయము చేసినట్టే తలఁచఁబడుననియుఁ జెప్పఁబడియున్నది. మనువునకుఁ బూర్వకాలమునందు కన్యాశుల్కము గొనువాడుక లేనట్టు మనుస్మృతినిబట్టియే కానిపించుచున్నది. మనువు:—

శ్లో॥ నానుశుశ్రుమ జాత్వేతత్పూర్వేష్వపిహి జన్మసు।
శుల్కం సంజ్ఞేన మూల్యేన ఛన్నం దుహితృవిక్రయమ్॥

అని పూర్వకల్పమునందు తాను శుల్కమను పేరుగల క్రయద్రవ్యమునుదీసికొని కన్యను రహస్యముగా విక్రయించుట యెన్నఁడును వినియుండలేదని చెప్పియున్నాఁడు. తల్లిదండ్రులకు కన్యావిక్రయాధికార మెచ్చటను గానుపించదు.

తమ బాలికలకు కుడుచుటకును, కట్టుటకును, అలంకరించుకొనుటకును విశేషద్రవ్య మున్నదిగదాయనియు, వరుఁడు రోగియు వృద్ధుఁడును అయిన నేమియనియు తలఁచుచున్నారే కాని తాము చేయు వివాహములు తమబాలికలకు సంతాపకారణములని యించుకైనను యోచింపకున్నారు. కొందఱు తల్లిదండ్రులు విశేష ధనమును గన్యాశుల్కముగాఁగొని వివాహము చేయునప్పుడే వరుఁడు ధనవంతుఁడైనచో తమ బాలిక యెప్పుడు వితంతువగునా? తమ యల్లుని ధన మెప్పుడు తమచేతఁ జిక్కునా? అని తలఁచుచున్నారు. కేవల స్వకృతోపయోగమునే చూచి తమ బాలికల యనుమతి నించుకైనను పొందక కన్యాశుల్కమునే యపేక్షించి చేయు వివాహములు తమ బాలికలకు సంతోషదాయకములుగా నెన్నటికిని గానేరవు.

వేదశాస్త్రములయందు కన్యాశుల్కము గొనిచేయు వివాహములు అధమములనియు, పాపకారణములనియు, చేయఁదగనివనియుఁ జెప్పఁబడియున్నది. వసిష్ఠుఁడు, కాత్యాయనులు, మార్కండేయులు మొదలగువారు కన్యావరుల పరస్పరానుమతి లేనిది వివాహములు చేయరాదనియు, కన్యాశుల్క మించుకయినను పొందరాదనియుఁ జెప్పియున్నారు. ధనాశాప్రేరితులయి కొందఱు పితృరూపరాక్షసులు వివాహము నైనకన్యకకే మరల కన్యాశుల్కముగొని వివాహము చేయుచున్నారు. వివాహము చేయునప్పుడు తమబాలిక సౌఖ్యమును గురించి తల్లిదండ్రులు సర్వవిధముల చేతను

పాటుపడవలయునే కాని ధనమే ముఖ్యముగా నెంచి వివాహము చేయరాదు. ఈ దురాచార మెట్లుప్రబలి యెన్నెన్ని నష్టములను చేయుచున్నదో విస్తరించి యంతగా వ్రాయనావశ్యకము లేదు. జీవితకాలమంతయు సుఖకష్టములకు వధూవరులు బద్ధులుగాని తల్లిదండ్రు లెట్లగుదురు? కని పెంచి ప్రాణతుల్యముగాఁ జూచుకొనుచున్న తమబాలికలను ధనమునకమ్మి వారియావజ్జీవమును కష్టములపాలు చేసే నిర్దయులై యెట్లు వివాహములు చేయు తల్లిదండ్రులకు మనసొప్పుచున్నదో నేనూహింపఁ జాలకున్నాను. సాధ్యమగునంతవఱకు తల్లిదండ్రులు తమబాలికల శ్రేయోభివృద్ధి నే యోచించవలయును గాని నరమాంస విక్రయము చేసి ధనము గడింపఁ దలపెట్టరాదు.

కన్యాశుల్కముగాఁ గొనిన ధనములో కన్యకకేమియు నియ్యక తల్లిదండ్రులే యపహరించుట చేతను, సాధారణముగా కన్యాశుల్కమిచ్చి వివాహమాడువారు వయోవృద్ధులుగానో ప్రజ్ఞాహీనులుగానో యుండుట చేతను కన్యక తినుటకయినను లేనిదయి, తనసుఖము చెడిచి ధనాశాప్రేరితులయి తనకు వివాహము చేసిన తన తల్లిదండ్రులను దూరుచు భర్తయందుఁ బ్రేమానురాగములు లేనిదయి యుండును. ధనమువలనఁ గలుగు ప్రేమానురాగములు నిజమైనవని మన మెన్నడును నమ్మఁ గూడదు. ఒక కుటుంబమునందు నలుగురాడుపిల్ల లున్నచో తల్లిదండ్రులు ఆనలుగురిని నాలుగువేల రూప్యములనుగా నెంచుకొనుచుందురు. తల్లిదండ్రులు కన్యాశుల్కము గొని వివాహము చేసిన కన్యక యుక్త వయస్కురాలై మగనియిల్లు చేరినతరువాత అత్తలును, ఆడుబిడ్డలును నెటికెలువిఱిచి "నీకొఱకుప్రన వెయ్యిరూపాయిలుపెట్టినామనియు" "పనియైనను చేయనేర"వనియు తిట్టుచు తల్లిదండ్రుల నేరమునకయి నిరపరాధినియగు నాకన్యకనే దూషించుచుందురు. కన్యావరుల పరస్పరానుమతిలేని వివాహము లిద్దఱికిని గూడ కష్టదాయకములే యని పైనే చెప్పియున్నాఁడనుగదా. కన్య సమాధానము నొంది వివాహము చేసినచో కన్యాశుల్కముగొను దురాచార మంతగా నుండదు. సాధారణముగా మనదేశమునందు జరుగు వివాహములలో కన్యావరుల పరస్పరానుమతి యేవివాహమునందును గానుపించదు. దేశాభిమానులందఱును ఇట్టి వివాహములను ప్రోత్సాహపఱుపక కన్యాశుల్కముగొని తమ బాలికలకు వివాహము చేయుట దూష్యమని తల్లిదండ్రులకు బోధపఱిచి కన్యలనమ్మువాడుకను క్రమముగా మాన్పింపఁ బ్రయత్నించవలయును.

ఏఁబదిసంవత్సరములకు మీఱినవయస్సు గలవారు వివాహమాడఁగూడదను సంగతి నావదువరులకు మొదట కర్ణకఠోరముగను, అతిక్రూరముగను తోచవచ్చును;

కాని కొంచెము దూరము ఆలోచించి యందలి లాభనష్టములను జర్చించినచో నందఱును అట్టివివాహములు జరుగఁదగనివని నిశ్చయముగాఁ జెప్పుట కెంతమాత్రమును శంకింపరు. ఈయాచారము సాధారణముగా స్త్రీలు ఋతుమతులై యుక్తవయస్సుఁ జెందినతరువాత వివాహ మాడఁగూడదని జాతులవారి నెక్కువబాధించును. ఇందు ముఖ్యముగా బ్రాహ్మణుల నెక్కువబాధించును. వారిలో సాధారణముగాఁ బది సంవత్సరములకు మీఱిన బాలికలను వివాహమాడఁగలుగుట తటస్థపడదు. వయస్సు మీఱినవా రట్టిబాలికలను వివాహమాడి కష్టపెట్టి దేహవ్యథలకు లోనగుదురే కాని యించుకైనను సుఖము పొందనేరరు. సాధారణముగా వాడుకలో "మొదటి వివాహ మాడుట దాస్యము చేయించుకొనుటకును రెండవవివాహమాడుట దాస్యము చేయుటకును" అని సామెతగూడ కలదు. వయస్సుమీఱి వివాహమాడినవారిలో నూటికొక్కరైనను తామాడిన వివాహమువలన తమకు సంపూర్ణ సౌఖ్యము గలుగుచున్నదని చెప్పువారుందురా? అని శంకింపవలసియున్నది. శరీరము వడఁకుచు నింద్రియపటుత్వము తప్పి విషయసుఖ విముఖులయ్యును గూడ వివాహ మాడవలయుననియే కోరుచుందురు. అట్టివారు తాము వివాహమాడి కష్టములపాలగుటయే కాక తాము వివాహము చేసికొనిన బాలికల సుఖము చెఱిచి వారినిగూడ కష్టములపాలు చేయుచున్నారు. అట్టివారు వివాహమాడుట సుఖపడుటకని యెంచక కేవల గౌరవార్థమనియే తలఁచుచుందురు. తనభర్త ముసలివాఁడని భార్యయు తనభార్య తనయెడలఁ బ్రేమానురాగములు కలదికాదని భర్తయు నొండొరులు చింతించుచుందురు.

కన్యాశుల్కరూపమున దొరకు విశేషద్రవ్యము నపేక్షించియు, వరుని గొప్పస్థితినిబట్టియు, తాము ధనవంతుల మగుదుమనియు, గొప్పవానికి పిల్లనిచ్చుటచేఁ దమకు విశేషగౌరవము గలుగుననియు, యోచించి తల్లిదండ్రులు తమబాలికల క్షేమము నించుకయైనను విచారింపక వయోవృద్ధులగు వారికిచ్చి వివాహములు చేయుచున్నారు. ఇట్టివివాహములుచేయు తల్లిదండ్రులు తమకూతురు వితంతువు కావలయుననియు, తమయల్లుని భాగ్యము తమకుఁ జెందవలయుననియుఁ గోరుచుందురు. తమపిల్లలు సుఖపడవలయుననియు సంతానవతులు గావలయుననియుఁ గోరు తల్లిదండ్రు లిట్టి పాపకార్యమున కించుకయినను నొడంబడరు. తల్లిదండ్రులు యోగ్యుఁడును తమ బాలికకీడగువాఁడును, విద్యావంతుఁడును అగు వరుని వెదకి వివాహము చేయవలయును.

శ్లో॥ కామమామరణా త్తిష్ఠే ద్గృహే కన్యర్తుమత్యపి।
నచైవైనాం ప్రయచ్ఛేత్తు గుణహీనాయ కర్హిచిత్॥

అని మనుస్మృతియందుఁ గన్యకు ఋతుకాలము సంభవించినను ఆమరణాంతము వివాహము లేక తనయింట కన్యగానైన నుండవచ్చును గాని గుణహీనుఁడగు వరునకుమాత్ర మెప్పుడు నియ్యఁబడఁగూడదని చెప్పఁబడియున్నది. వివాహము చేయునప్పుడు తల్లిదండ్రులు వరుని యోగ్యతను గుణమును విచారింపవలసినదే కాని ధనమే ముఖ్యముగా నెంచరాదు.

కన్యక యుక్తాయుక్త వివేకము గలదయి తనకు వివాహముఁ జేయఁబోవు వరుఁడు వయస్సు మీఱినవాఁడని తెలిసికొని అతని వివాహమాడుటవలన తనకు సంభవింపఁబోవు నష్టములను గుర్తెఱిఁగి తన్నాతని కీయవలదని యెంత చెప్పినను తల్లిదండ్రులు వినక వివాహమయినను మానుకొనెదనని యేడ్చుచుండెడి తమబాలికను నిర్దయహృదయులై యీడ్చి తెచ్చి వధ్యస్తంభమునకుఁ బశువును గట్టురీతిని బట్టి యావయస్సు మీఱిన వరునకుఁ గట్టిపెట్టుచున్నారు. వివాహమునాడే భర్తయం దిష్టము లేని కన్యక కలకాలము నాతనిగూడి యెట్లు సుఖింపనేర్చును? పరస్పరానురాగము లేని భార్యాభర్తలెట్లు కాలము సుఖముగా గడపఁగలుగుదురు? "నస్త్రీ స్వాతంత్ర్యమర్హతి" యను మనువచనమును బట్టి స్త్రీలకు కొంచెమయినను స్వాతంత్ర్య మియ్యఁగూడదనియు, తల్లిదండ్రు లించుకయినను ఆలోచించక తమ బాలికల క్షేమము విచారింపక చేయు వివాహములు యుక్తమైనవే యనియు, స్త్రీలకు స్వాతంత్ర్య మియ్యఁగూడదని మనువు చెప్పియున్నాఁడుగనుక స్త్రీలు తమంత తాము భర్తలను వరించుట కూడదనియుఁ గొందఱు మూఢజనులు చెప్పవచ్చును; కాని అట్టివారి యభిప్రాయములను మనమంతగాఁ బాటించరాదు. స్త్రీలకు వ్యావహారిక స్వాతంత్ర్య మియ్యఁగూడదని మనువు తాత్పర్యముగాని భర్తలను తమంతతాము గోరుకొను స్వాతంత్ర్య మియ్యఁగూడదని యెంతమాత్రమును కాదు. కన్యావరుల పరస్పరానురాగమును సమాధానమును లేని వివాహ మొండొరులకు సుఖము నియ్యఁజాలదు.

మనదేశములో ప్రస్తుతము కులస్త్రీలయందు వ్యభిచారము హెచ్చుటకును వితంతువుల సంఖ్య వృద్ధియగుటకును ఇదికూడ నొక గొప్పకారణము. వయస్సు చెల్లినను తాము వివాహమాడుటవలన నించుకైనను దమకు సుఖము కలుగనేరదని తెలిసినను అదివఱకు తమ కెందఱు సంతానమున్నను భార్యపోయిన పదమూఁడవదినముననే మరల వివాహ మాడవలయునని ప్రయత్నించుచుందురు. ఈదురాచార మితరదేశస్థులయందు బొత్తుగా లేదని నేను చెప్పఁజాలను. సంపూర్ణవయస్సు వచ్చిన స్త్రీలను వివాహమాడు వాడుక గలవారియం దీయాచార మంతగా నష్టము కలుగఁ

చేయుదు; కాని ఋతుమతులగు స్త్రీలను వివాహ మాడఁగూడదను జాతులవారియందుమాత్ర మీదురాచారమువలన సంభవించు నష్టములిన్నియన్నియని వ్రాయ నలవి కాదు. పదునాలుగు సంవత్సరములకు మీఱిన బాలికలను వివాహమాడఁగలిగినవారును శరీర దార్ఢ్యము గలవారును వివాహ మాడినను అంతగా నష్టము సంభవింపదు. బ్రాహ్మణులయందు పదునాలుగు సంవత్సరములకు మీఱిన బాలికలను వివాహమాడఁగలుగుట సంభవింపనేరదు. ఈ దురాచారమువలన సంభవించు నష్టములను తాము తెలిసికొని ప్రతిమనుష్యుఁడును సాధ్యమగునంతవఱ కట్టివివాహములను ప్రోత్సాహపఱుపకుండవలయును.

వినుటమాత్రము చేతనే జనసామాన్యుల కతినింద్యముగాను హాస్యాస్పదముగాను నుండునదియుఁ దలపెట్టిన మాత్రముననే వ్రాయుటకు చేయాడనీయక హృదయశల్యమువలె నాకు సంతాపకరమయినదియు నగు స్త్రీపునర్వివాహమును గుఱించి యోచింతము. దయాధర్మస్వరూపుఁడగు భగవంతుఁడు తనసృష్టియందలి సకల ప్రాణులును సుఖమునొందవలయుననియే కోరుచుండునుగాని, ఒకరు కష్టములనే పొందవలయుననియు మఱియొకరు సుఖమునే పొందవలయుననియు పాక్షికబుద్ధితో నెప్పుడును కోరఁడు. పురుషులకుమాత్రమే సర్వస్వాతంత్ర్యములను ఇచ్చినాఁడనియు వారుమాత్రమే సుఖపడఁదగినవారనియు స్త్రీలు సౌఖ్యము నొందుటకును స్వాతంత్ర్యముల ననుభవించుటకును అర్హులుకారనియు నెన్నఁడుఁ దలఁచఁగూడదు. అట్లుతలఁచినచో నిర్వివాదముగా నెల్ల మతములవారును అన్నిజాతులవారును సర్వసమత్వమే భగవన్మతమని సిద్ధాంతపఱిచిన యంశయమున కొప్పుకొనక సర్వకారుణ్యుఁడగు భగవంతునియందు పాక్షికబుద్ధి నారోపించిన ఘోరపాతకమునకు పాత్రుల మగుదుము. తనసృష్టియందలి సకలప్రాణులును సౌఖ్యమునే పొందవలయునని భగవంతుని యభిప్రాయము. మృగాదులు మొదలుకొని మనుష్యునివఱకును సౌఖ్యము నొందవలయుననియే యెల్లప్రాణులును కోరుచుండును. జ్ఞానమెక్కువగాఁ గలమనుష్యుఁడు భగవంతునిచే నియ్యఁబడినవాని నుపయోగపఱుచుకొని భగవంతుని యెడలను ప్రపంచమునెడలను తనకుఁగల కర్తవ్యముల నెఱవేర్చుచు సుఖముగాఁ గాలము గడపుకొన యత్నించుచుండును. ప్రపంచమునం దెట్టిమూఢునకయినను కష్టముల ననుభవించవలయునని యుండదు. పురుషు లెట్టిసౌఖ్యము నొందుచున్నారో స్త్రీలును అట్టిసౌఖ్యములనే పొందవలయునని భగవంతుని యుద్దేశము. [సశేషము.]

కొ. రా. వేం. కృష్ణారావు.

జయద్రథనాటకము. (౨౬౮-పుట శేషము.)

కల—ఆమె గొప్పయేమి! నీకిష్టమైనయెడల నూరుగాయల యోగ్యమయినవాను. పచ్చున్నవాను. ఆమెనుమాత్రమునకుము. ఆమెమాత్రము బంగారు తినుటలేదు. ఇంకనవవలెనంటే పిండివంటలు బహుయోగ్యమయినవానుము. జయద్రథుడు రాకమునుపామె జయంతునకెంతదగ్గరగానిలిచెనో చూచినావా?

కామ—చూచితిని. నిలచిననేమి!

కల—ఏమి! ఏమి!! అవే వారియంతర్గతమయినదుర్మార్గప్రయాలోచనలకు సూచన. కామపాలా! నామాటవినుము. నిన్ను నే లక్షద్వీపంబునుండి యిటకు దెచ్చితిని. ఈరాత్రి నీవును మాతో కావలిగాచుచుండుము. జయంతుడు నిన్నెరుంగడు. గనుక సమయమువేచి నీవాతనితో వైరమేవిధమునసైన తెచ్చికొనుము. అటుపిమ్మట నేనాతని కోపమునకు తగినపనియొనర్చెదను.

కామ—మంచిది.

కల—అతడు బహుకోపధారి. నిన్ను కొట్టరావచ్చును. మరి తకొట్టవచ్చునట్లు ప్రేరేపుము నిన్ను కొట్టినంతమాత్రమువలన నేనాతనినుద్యోగంబునుండి తొలగింపబడునట్లు చేసెదను. ఈపనివలన నీవాంఛలు బహుస్వల్పకాలములోనే సఫలములు కాగలవు.

కామ—వీలున్నయెడల ముఖ్యముగా జేసెదను.

కల—నాది పూచీ. జడియకుము. కోటవద్దకుశీఘ్రముగ రమ్ము—

కామ—మంచిది—సెలవు. (నిష్క్రమించుచున్నాడు.)

కల—జయంతుడామెను ప్రేమించుననుటకు సందేహములేదు. ఆమెయు నాతని ప్రేమించవచ్చును. అయిన జయద్రథుడు బహుయోగ్యుడు; నిజముగా నామెకు తగినభర్త—ఆమెను నేనును ప్రేమించెదను. అయిన నాప్రేమ నిజమైనవాంఛతో గూడినది గాదు. నాకాతనిపైకోపముతీర్చుకొనుటకుపుట్టినది. ఆతనికిని నాభార్యకును సంబంధముగలదనుమాట యోచించినప్పుడు నాగుండెఝల్లుమనకమానదు. ఇదియసత్యమై యుండవచ్చును. అయిననిప్పుడు నేదలచినపని యాతనికిని ఆతనిభార్యకును వైరముపొసగించుట. ఈపనికి కామపాలుని ధైర్యమవలంబించి పనిచేయవలెను. ఆతడట్లుచేసినయెడల జయంతునిజుట్టు నాచేతిలోనిదే యగును. జయద్రథునివలన నేనుచెప్పరాని గౌరవమును, విస్తారము ధనమును పొందుదుననుటకు సందేహములేదు. ప్రస్తుతము నేజేయు ఘోరకృత్యము మరుగుపడియున్నది. దొంగచేయు ఘోరకృత్యము చేయువరకును తెలియదు.

౨. సీను.

[ప్రతీహారుడు జనులు వెంబడింపగా ప్రవేశించును.]

ప్రతి—తురుష్కసైన్యంబుల నాశనంబునకు సానంద చేతస్కులై జనులెల్ల రీదినమున తమతమయిచ్ఛకువచ్చిన యాటపాటలయందు వర్తింపప్రభువగు జయద్రథుని యాజ్ఞ నే పెల్లరికి చేయవచ్చితిని. ఇదిగాక ఈదినమున ఆయనశోభనముహూర్తము. పరమదయాళువగు పరమాత్ముఁడు మనపాలిట నిలిచి జయద్రథునకిశంబును క్రోచుగాత!!

(నిష్క్రమించుచున్నాఁడు.)

౩. సీను.

కోటలోనిరొంగది

[జయద్రథుఁడు, గుణవతి, జయంతుఁడు—సేవకులు—ప్ర॥]

జయద్ర—జయంతా! భద్రముగా కావలియుండవలెను. మనము న్యాయమయిన హద్దుల నతిక్రమించక రొండలు తెలియకుండ జేసికొనకుండుట నేర్చికొందము.

జయం—కలహప్రియుఁ డీరాత్రి కావుండును. అయిన నేను జాగ్రత్తతోచూచుచుండెదను.

జయద్ర—కలహప్రియుఁడు చెడునమ్మకము కలవాఁడు. నీకు శుభమగుగాక. రేపుదయమున నీతో మాటాడవలెను.—(గుణవతితో) ప్రియసఖీ రమ్ము.

(జయద్రథుఁడు, గుణవతి సేవకులు నిష్క్రమించుచున్నారు.)

[కలహప్రియుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

జయం—కలహప్రియా! రమ్ము. మనము కావలియుండవలెను.

కల—ఇంకను పదిగంటలైనను కాలేదు. ఇప్పుడేమి కావు. తనభార్యతో సరస సల్లాపములు జరుపుటకు మనప్రభువిప్పుడే మనకు సెలవొసంగెను. కాన మన మాతని నిందింపగూడదు.

జయం—ఆమెబహురూపవతి.

కల—ఆమెకన్నులయొక్క సొబగు చెప్పతరమగునా?

జయం—గొప్పకన్నులు! ఆకన్నులామె సద్వ్రతను చూపుచుండును.

కల—ఆమె మాటాడినప్పుడు యావనప్రజనుల హృదయంబులెట్లామెను వాంఛించును!

జయ—ఆమె సృష్టిలోనికెల్ల పరిపూర్ణవిగ్రహము.

కల—మంచిది. ఈశుభదంపతు లనూనసౌఖ్యంబనుభవింతురుగాక! అయ్యా! ఈ రాత్రి రెండుగిన్నెల మధుపానము చేయవలెను. రమ్ము. ఇద్దరు కాశ్మీరదేశీయులు వాకిటనే చియున్నారు. వారుజయద్రథుని పేరుచెప్పి కుంచెడు కుంచెడైనను పానము చేయుదురు.

జయం—కలహప్రియా! ఇప్పడిబ్బందిపరచకుము. నేను మధువు విస్తారముపుచ్చు కొనలేను. వారిని మరియొకవిధముగా మర్యాదచేయవచ్చును.

కల—వారు మనస్నేహితులు. ఒక్కగిన్నెమాత్రమే, మీకొరకు నేను త్రాగిపెట్టదను. రండి.

జయం—ఈరాత్రి నేనొక్కగిన్నెమాత్రమే త్రాగితిని. దానియందునురహస్యముగా నీరుకలిపితిని. నేనుత్రాగుటయందు మరదృష్టవంతుడను; కొంచెము త్రాగినతోడనే యొడలెరుంగకుందును.

కల—ఏమండీ!— పండుగదినమున నిట్లుచెప్పటతగదు. మనకాశ్మీరదేశీయులిష్టపడుచున్నారు.

జయం—వారెచ్చటనున్నారు?

కల—గుమ్మమువద్ద నేయున్నారు. లోపలకు రప్పింపుడు.

జయం—సరే, నాకెంతమాత్రమును ఇష్టములేదు. (నిష్క్రమించుచున్నాడు.)

కల—ఇదివరకేతడు త్రాగియున్నదానికి జతగా మరియొకగిన్నెడు త్రాగింపగలిగితినేని యీతండు నాకుక్కపిల్లచేయునంతటి యల్లరిచేయుననుటకు సందేహము లేదు. ఇక మనకెలివితక్కువ కామపాలుడు గుణవతిపై మనసునిల్పుటచేమతిభ్రమచెందియుండి యిదివరకే దిట్టముగత్రాగెను. ఇప్పడీత్రాగుబోతులగుంపులో జయంతునిచేత తాళముకొట్టించవలెను. అక్కడనుండి కొంతభాగవత ప్రారంభమగును— వారువచ్చుచున్నారు. నేను తలచినట్లు జరిగినయెడల గాలి విసరునప్పటివాలునున్న పడవవలెనే నాకోరికలు తలచినట్లు సఫలమగును.

[జయంతుడు, మనోరంజనుడు, కామపాలుడు ప్రవేశించుచున్నారు.
సేవకులు మధురసముతో.]

జయం—దేవసాక్షి. ఇదివరకే నొకగిన్నెడు త్రాగియుంటిని-

మనో—ఈచిన్నగిన్నెతో పుచ్చుకొనుము, రెండుడబ్బులయొత్తైనను లేదు.

కల—అయ్యా! నాకు. మధువు తెండి, తెండి.

విచిత్రవృత్తము.

మనంబారలేక్క జనంబెల్ల మెచ్చగ
ఘనంబైనపాత్రగ, గొనుండీర తెల్లగ

కొంచెమయినను తెండి. తెండి.

జయం— ఛీ. బస్. మంచిపాట!

కల—ఈపాట నేను శ్రీరంగములోనేర్చుకొంటిని. వైష్ణవోత్తములు త్రాగుటయందు

బహునేర్పరులు. మీశివార్చకులు వారలకెంతమాత్రమును చాలరు. త్రాగుండీ! త్రాగుండీ!!

జయం—మీవైష్ణవులంతగొప్పవారా?

కల—గొప్పయేమి! బహుదిట్టలు. శైవులు వారిముందర గవ్వకైనను పనికిరారు. శాక్తేయులసలేచాలరు. తక్కినవారిసంగతి చెప్పనేల? తుర్కలకు మీరు త్రాగు గిన్నెలయొక్క గొప్పతనము చూచుటకే వమనమగును.

జయం—ఈగిన్నె మనయజమానుని పేరు చెప్పి త్రాగుచున్నాను.

మనో—ముఖ్యముగా ఆయనపేరే చెప్పి త్రాగుము. నేనును నీకు సహాయపడెదను.

కల—ఓమనోహరమగు వైష్ణవప్రపత్తా!

కీర్తన.

తరల. భువనమందున పుట్టు పుట్టువు పూజ్యమైతనరారగా
తెవుగతిన్ గుణశాలు రెల్లరు త్రాగు సీమధువెప్పుడున్
జనము సత్త్వము కీర్తిలాభము సర్వసౌఖ్యమునిచ్చుని
య్యవసరంబున త్రాగుడెల్లరు హాయిగాగను ప్రాణముల్.

మధురసము! తెండి! తెండి.

జయం—ఈకీర్తన మొదటిదానికంటె చిత్రముగానున్నది.

కల—మరియొకసారి పాడుదునా?

జయం—వద్దు. నేనుఒప్పుకొనను. దైవమందరికంటెను గొప్పవాడుగదా! ఆయన చేతననేకులు రక్షింపబడవలసియున్నారు. కొందరు శిక్షింపబడవలసియున్నారు.

కల—మీరుచెప్పినది సత్యము.

జయం—నాయిష్టము—మనయజమానునకుకోపమువద్దు—నేనురక్షింపబడవలెనని.

కల—అయ్యా! నేనును రక్షింపబడవలెనని నాకోరిక.

జయం—అయితే నాకంటె నీవు ముందర రక్షింపబడగూడదు. నేను నీకంటెనధికుడను. నీవుధ్వజధారివి. నేనో నాయకుడను. దీనికేమి. మనపని మనముచూచుకొందము. భగవంతుడు మనలనుపాపమునుండి రక్షించుగాత! ఇక రాజకార్యాలోచనచేయుదము. నేనుత్రాగితినని మాత్ర మనుకొనకుడు. ఇతడు నాధ్వజధారి. (ఎడమచెయ్యి చూపుచు) ఇదినా కుడిచెయ్యి; (కుడిచేతినిచూపి) ఇదినాయెడమ చెయ్యి. నేనిప్పుడు దేహముతెలియకుండలేదు. నేను బాగుగా నిలువగలను. మాటాడగలను—

[నశేషము.]

స్త్రీ హి తో ప దే శ ము. (౨౫౨-పుట శేషము.)

———:o:———

విరేచనములు కట్టినతరువాత మామూలుప్రకారము భోజనము చేయుచు పాదములు వెచ్చగానుంచుకొనుచు నుండవలెను. విశేషముగా విరేచనములయియున్న యెడల రోమసంబంధమయినగుడ్డ కడుపుమీదవేసికట్టుకొని యుండవలెను.

గర్భిణీ స్త్రీలకు రక్తముయొక్క ఉష్ణతచేతను, ఆకాలమందుండెడి నిర్వ్యాపారస్థితిచేతను, రాత్రులయందు ముఖ్యముగాను ఒక్కొక్కప్పుడు పగటిభాగమందును ఏమియుతోచకుండ ఏదోచెప్పజాలనిబాధగానుండును. ఇట్లుండుటచే మరే హానియులేదుగాని నిద్రపట్టకయు విశ్రాంతిలేకయు శ్రమగానుండును. ఇందుకు మరేమియు ఔషధముపుచ్చుకొననక్కరలేదు. మంచివాయువు ప్రసరించుగదులలో నిద్రించుట, చన్నీళ్ళలో ప్రాతఃకాలమందు శరీరమంతయు కడుగుకొనుట, రాత్రి పరుండబోవునప్పుడు చన్నీళ్ళలో తడిపినగుడ్డతో దేహమంతయు తుడుచుకొనుట శరీరపరిశ్రమ లఘ్వాహారము ఇటువంటి జాగ్రత్తలచేత నెమ్మదిగానుండును. శరీర పరిశ్రమ అనగా ఆకాలమందు తగినపూర్వోక్తమయిన శరీరపరిశ్రమచేయు స్త్రీలకు ఈబాధయుండదు. కేవలనిర్వ్యాపారముగానుండు వారలకీబాధకలుగుచుండును.

గర్భిణీస్త్రీలకు గుండెలలోమంట తరుచుగాకలుగుచుండును. అది అతిభోజనమువలన సంభవించును. గర్భిణిగానున్నపుడు తనమామూలు ఆహారముగాకుండ గర్భములోనున్న శిశువునిమిత్తమయి అధికఆహారముపుచ్చుకొనుట ఆవశ్యకమని చెప్పబడు తప్పు అభిప్రాయములనుబట్టి గర్భిణులు తమకు సులభముగా జీర్ణమగుదానికంటె ఎక్కువ యాహారమును భుజింతురు. ఆకారణమునుబట్టి గుండెమంట, అజీర్ణము మొదలగు బాధలుకలుగుటయేకాక వారికిని గర్భస్థశిశువులకునుగూడ బలహీనతసంభవించును. మితాహారము సర్వదా సుఖకరమని జ్ఞాపకముంచుకొనవలెను. పుచ్చుకొనుపదార్థములు లఘువుగానుండునట్లు చూచుచుండవలెను. ఇందుకు ఔషధమున సున్నపునీళ్లు (అనగా సున్నము ౮ డబ్బులయెత్తు ఒకసేరునీళ్ళలోవేసి ౮ జాములుంచి తేరిననీళ్ళు తీసికొని ఒకసీసాలోవేసికొని గాలితగలకుండ మూతవేసియుంచుకొనినవి) రమారమి గద్దెడుతీసి పాలలోవేసిపుచ్చుకొనవలెను.

గుండెలలో మంటవలెనే జఠరమందు వేడిగానుండుట గర్భముయినప్రారంభావస్థలో కలిగియుండును. ఇది శిశుచలనమయిన పిమ్మట పోవును. కొందరికి తరువాతనుగూడనుండును. ఇదికలిగియున్నప్పుడు పుల్లనితేన్పులును లోపలినుండి పల్చనికళ్ళెవంటి పదార్థమును వచ్చుచుండును. దీనికి పైనిచెప్పిన ఔషధమేయుపయోగించవచ్చును.

గర్భిణులకు మూలశంకబాధకలుగుటగలదు. ఇందుల లక్షణమేమనగా. ఆసన

మునకుచుట్టునుమెత్తగా ఎర్రగానల్లగానుండు చిన్నచిన్న అంకురములు బయలుదేరి బహిర్దేశమునకు వెళ్ళినప్పుడెల్ల వానివెంబడి రక్తము స్రవించుచుండును కావున అవసరమగునంతె సేపుకంటె నెక్కువకాలము కూర్చునియు నుండకూడదు. ఆ అంకురములు పెద్దవిగానున్నయెడల పేగుకూడ వెలుపలికిరాగలదుగనుక అట్లువచ్చినప్పుడు వ్రేలితో వానిని లోపలికి నెమ్మదిగా త్రోసివేయవలెను. మూలశంకబాధ విశేషశ్రమకరమైనదియును చికిత్సచేసినను తరుచుగా గర్భిణ్యావస్థయందంతటనుండు నదియునుగానున్నది. ఇది గర్భము ఆసనగతమైన రక్తనాళములపైని మోయుటచేత కల్గును. మలబద్ధతచేతను విరేచనములచేతను విరేచనములగుటకు గాఢమయిన ఔషధములుపుచ్చుకొనుటచేతను వృద్ధిపొందును. ఇందుకు ఔషధము మంటగానుండి బాధయెక్కువగానున్నప్పుడు వేడినీళ్ళ ఆవిరి ఆప్రదేశమందు పారించుట వెలిగారము పావుతులము రెండుతులముల నేతిలోవేసి తయారుచేసిన తైలము రాయుట, మెత్తని పిండి పాలతోనుడికించి కట్టుకట్టుట, ఆప్రదేశమును సబ్బుతో శుభ్రముగా కడుగుచుండుట, మాచికాయచూర్ణము ౭ అణాలయెత్తు ౧౪ తులముల నేతిలోవేసి రంగరించి అదిరాచుట, ఇటువంటివానిచేత శాంతించును. ఈ బాధకలిగినప్పుడు వారమున కొకటిరెండుసార్లు కొంచెము చిట్టాముదము పుచ్చుకొనుచున్నయెడల మలముగట్టిగాఅయి విశేషముగాబాధించకుండ విరేచనమగుచుండును. ఈబాధ కలిగియున్నకాలములో కాక పదార్థములును బలుహారపదార్థములును వర్జించి సామాన్యమయి బలముకలుగచేయు లఘుద్రవ్యములు పుచ్చుకొనవలెను.

గర్భముమీదచర్మము విశాలమగు నొప్పిచేత బాధకలుగచేయును. ఈబాధ ప్రథమగర్భమునకు తరుచుగాకలుగును. ఇది కలిగినయెడల ప్రతిదినమును రాత్రియొకసారి పగలొకసారి కొబ్బరికర్పూరముకలిపిన నూనెతో కడుపురాచి వెడల్పైన రోమసంబంధమయిన పట్కా అనుకూలముగా పైనవేసిబిగించుకొనవలెను. ఈ విశాలమగుటలో పగిలినయెడల అందుకు తగిన నవనీతమువంటి దేదైనను వైద్యునితో సలహాచేసి వేసికొనవలెను.

స్థూలకాయముగల స్త్రీలకును ఇదివరకు చాలమంది బిడ్డలుకనిన వారికిని వెనుకటికాన్పులలో నడుముకట్టు అనుకూలముగా కట్టుకొననివారికిని గర్భము వ్రేలాడుచు చాలబాధగానుండును. అట్టిస్థితిలో గర్భమునుపైకి నిలిపియుంచు రబ్బరు పట్కాగాని రోమసంబంధమయిన ఫ్లానెలు మొదలయిన గుడ్డగాని గర్భముమీదనుంచి నడుముకు అనుకూలమయినంతబిగువుగాకట్టుకొనవలెను.

ప్రసవసమయము సమీపించునప్పుడు అనగా సమీపించకమునుపు మలబద్ధము లేకుండ తగినజాగ్రతలోనుండవలెను. ఎందువలన ననగా ఆసమయములో మలబద్ధ

స్థితియున్నయెడల ప్రసవవేదన యెక్కువగుటయేకాక చాలసేపటికిగాని ప్రసవము కాదు.

కొంతమంది స్త్రీలకు గర్భిణులుగానున్న సమయములో పళ్ళుసలుపుట, పుప్పి పల్లగుట, ఇట్టిబాధలు కలుగుటకలదు. ఆబాధనివారించుటకు పుప్పిపళ్ళు ఊడ తీయించుకొనుట ముఖ్యమని ఆలోచించి అట్లుచేయుచుందురు. గర్భిణులుమాత్రము ఆలాగునయెప్పుడును ఊడతీయించుకొనగూడదు. దానివల్ల చాలప్రమాదముసంభవించును. పుప్పిపంటిబాధకు దానిలోకొంచెము నల్లమందుంచి ద్రవము మింగకుండ ఉమ్మివేయుచుండుటచేతను లేదా ఆపంటిగుంటలో కొంచెము కవిరి ఉంచుకొని కరిగించుటచేతను పైనశొంఠిపొడిచేసి యుడికించిన పిండికట్టుటచేతను ఉపశమనము కలుగును. పుప్పిపల్లుగాక వట్టిపంటిసలుపు మాత్రమే కలిగియున్నయెడల విరేచనములకౌషధముపుచ్చుకొనినయెడల శాంతించును. పైనచెప్పిన పిండికట్టుకూడ కట్టవచ్చును. రాత్రిపరుండునప్పుడు కట్టుకట్టినయెడల అనుకూలముగనుండును— గర్భిణిగానున్నప్పుడు పళ్ళుచెడిపోవుట సాధారణముగా కలుగుచుండును. కొందరికి బిడ్డకలిగినప్పుడెల్ల ఒక్కొకపల్లూడిపోవును.

గర్భవతులుగానున్నప్పుడు శిశుచలనమగువరకు కొందరికి ఉదయమునలేవగానే ఒడలుతిరుగుట నోటివెంబడి నీళ్ళుకారుట మొదలైనపైత్యపుజబ్బులక్షణములుగల బాధకలిగియుండును. ఇది యెక్కువయిబ్బందిచేయునదికాదు. గాని శ్రమకరముగానుండును. ఒక్కొకప్పుడు కడుపులోనేదైన జీర్ణముకానిపదార్థమున్నయెడల అదివెడలిపోయి బాధశాంతించును. ఈబాధ గర్భిణిసమయములో జఠరమునకును గర్భమునకును కలిగియుండు సంబంధముచేతను నెలలునిండుసమయములో గర్భము యొక్క పైభాగము జఠరమును ఒరిసియుండుటచేతను కలుగును కాబట్టి కొందరికీ బాధ నివర్తికానేకాదు. అందుకు అనుకూలకాలప్రవృత్తి అగుసాధనము. భోజన విషయములో జాగ్రత్తతోకూడిన నియమములును చేసికొనినయెడల పరిహారముగా నుండును.— గర్భిణిగానుండుకాలములో కలుగునట్టిచిన్నజబ్బులు క్షేమకరములే అనియు గర్భస్రావముకాకుండ సుఖప్రసవమై అనుకూలమయిన బిడ్డలుకలుగుటకు సాధనములగుననియు చాలమందియెంచెదరు. అది నిజమే-

ప్రథమగర్భప్రసవమైన వెనుక కొందరు స్త్రీలకు చనుమొనలు సలుపెత్తుచు కురుపులయి బాధించును- అట్లుకాకుండచేయుటకు ఉపాయమేమనగా ప్రసవసమయమునకు ముందు ౧-౨ మాసములు వాటిని రెంటిని సమానపరిమితిగల ఉష్ణజలాముతో రాత్రియును ఉదయమునను కడిగివేయుచుండవలెను- రవికలరాపుడు

వాటికి కలుగకుండ రవికలు తొడుగుకొనకయైనను తొడుగుకొనినను వదులుగా తొడుగుకొనుటయైనను ఉండవలెను- గర్భిణీసమయములలో స్తనములందు విశేషపు మార్పులు కలుగుచు, అభివృద్ధిపొందుచుండుటనుబట్టి విశేషముగా దురదయు నొప్పి పెట్టుచును ఉండును- అవివాని అంతట అవే పోవు బాధలుగనుక అందునుబట్టి యేవిధమయినభయమును పొందకూడదు- ఇందుకును సమాన పరిమాణము గల ఉడుకులాము రాయుచున్నయెడల ఉపశమనముగానుండును-

మూత్రవిషయము—గర్భిణీస్త్రీలకు ఈవిషయమయిన బాధ మూడువిధములుగానుండును- ౧. లఘుశంకకు వెళ్ళవక్కరయే లేకపోవుట- ఇదికొంచెము శరీరపరిశ్రమచేతను నాల్గుగంటలకొకక్కొకపర్యాయము అందునిమిత్తమయి కొంచెము ప్రయత్నము చేయుట చేతను నివారణయగును- ౨- తరుచుగా వెళ్ళుచుండుట- జాడించి విరేచనమగుచున్నయెడలను లఘువైన ఆరోగ్యకరమయిన ఆహారము పుచ్చుకొనుచున్నయెడలను ఇదినిమ్మళించును- ౩-ఇక మూడవవిధమయినబాధయెంతమాత్రమును ఆపలేకపోవుట- ఇది తరుచుగా నెలలునిండు సమయములో అకస్మాత్తుగా నడుచుచున్నను, వంగినను, దగ్గినను, తుమ్మినను, వెంటనే లఘుశంకకు బోవలసివచ్చుట- ఇది మూత్రకోశముపైని గర్భముయొక్క ఒత్తుడుచేత కలుగుచున్నది- కావున ప్రసవానంతరము ఈబాధపోవును- నీళ్ళుకు ద్రవపదార్థములును విశేషముగా త్రాగక మితముగాపుచ్చుకొనవలెను-

మూర్ఛ—గర్భిణిగానున్న కాలములో శరీరమందంతట అనేకవిధములయిన మార్పులు నరములు మొదలైనవానికి ఒత్తుడును కలుగుచుండు కారణమునుబట్టి కొందరికి మూర్ఛవచ్చినప్పుడు వికారమును కొందరికి కేవలమూర్ఛయునువచ్చును- కాని అదియొక అపాయమును కలుగచేయదు- అటువంటిబాధతటస్థమయినయెడల వెంటనే పెల్లకిల, తలక్రింద తలగడలేకుండ పరుండవలెను. బిగువైన బట్టలు రవికలు మొదలయినవియేమైన నున్నయెడల తీసివేసికాని వదులుచేసికాని మంచిగాలితగులునట్లును చల్లగానుండునట్లును చేయవలెను- ముఖముమీద చల్లనినీళ్లుచల్లవలెను- నవాచారపు ఉప్పు(Smelling salt) వాసనచూపించవలెను-చుట్టును విశేషజనము లేకుండ చేయవలెను- లఘ్వాహారముపుచ్చుకొనునట్లు చేయవలెను-

గుండెలుకొట్టుకొనుచుండుట కొందఱు సుకుమారస్త్రీలకుండును-ఇది గర్భిణికాలమందుమాత్రమేయున్నయెడల నెంతమాత్రమును అపాయకరముకాదు- రక్తనాళములకు గర్భమువల్ల కలుగు భారమువలన కలుగుచుగావున సామాన్యచికిత్సవలననే నివర్తించును- [సశేషము-]

24 వలంది. రామారావు.

సూర్యశతకము. (౨౫-వ పుట శేషము.)

స్ర॥ బిభ్రాణశ్శక్తిమాశు ప్రశమితబలవ త్తారకౌర్జిత్యగుర్వీం।
కుర్వాణో లీలయాధః శిఖినమపిలస చ్చంద్రకాంతావభాసం।
ఆదధ్యాదంధకారే రతిమతిశయినీ మావహన్వీక్షణానాం।
బాలోలక్ష్మీమపారా మపర ఇవగుహో హర్పతే రాతపోవః॥ ౨౫॥

మ॥ బలవత్తారక మంక్షు సంక్షపణ శుంభచ్ఛక్తి, సచ్చంద్రకాం।
త లసద్ద్యోత శిఖిత్వరాక్రమిత, యుద్దామాంధకారాతి పు।
ష్కల నేత్రోత్సవకారి, బాలదివసేశజ్యోతి, విద్యోతి లు।
ప్తులు మీకిచ్చు ద్వితీయ పావకతనూజుండో యనం జయ్యనన్॥ ౨౫॥

స్ర॥ జ్యోత్స్నాంశాకృష్టపాండు ద్యుతితిమిరమషీ శేషకల్మాషమీష।
జ్జృంభోద్భూతేనపింగం సరసిజరజసా సంధ్యయా శోణశోచిః।
ప్రాతః ప్రారంభకాలే సకలమివజగ చ్చిత్రమున్మీలయంతీ।
కాంతి స్తీక్ష్ణత్విషోక్ష్ణాం ముదముపనయతా త్తూలికే వాతులాంవః॥ ౨౬॥

చ॥ ఒకయెడ వెన్నెలల్తెలుపు నొక్కెడఁ జీఁకటి నల్పుఁదమ్మి పు।
ప్పొకకడఁ బచ్చసంజ యెఱుపొక్కెడఁగా భువనాఖ్యచిత్ర ము।
త్సుకతను వ్రాయు నర్కునకుఁ దూలిక పోలికనొప్పు ప్రత్యుషః।
ప్రకటిత కాంతి మీకుఁ గనుపండువుగావుత మెల్లకాలమున్॥ ౨౬॥

స్ర॥ ఆయాంతీ కింసుమేతో స్ఫురణిరరుణితా పాద్మరాగైః పరాగై।
రాహోస్విత్స్వస్యమాహో రజనవిరచితా వైజయంతీరథస్య।
మాంజిష్ఠ ప్రష్ఠవాహావళివిధుతశిర శ్చామరాళీసులోకై।
రాశంక్యాలోకితైవం సవితురఘనుదే స్తాత్ప్రభాత ప్రభావః॥ ౨౭॥

మ॥ హరిరింఖోద్ధత పద్మరాగజ పరాగారక్తమై వచ్చు ని।
ర్జర భూమీధరమార్గమో, నిజరథ ప్రాంచత్కుసుంభధ్వజాం।

---

౨౫. తారక=చుక్కలు, తారకాసురుఁడు. మంక్షు=శీఘ్రము. శక్తి=బలము, ఆయుధవిశేషము, కల. సచ్చంద్రకాంత—ఆక్రమిత=అందమగు చందురుని యుపైయొప్పు వెలుఁగును నగ్గిని గొబ్బునఁ బోనుఁగు పఱచునది, చక్కని పింఛపుకన్నుల కదలమెఱయు కాంతిగల నెమిలిని వడిగ నెక్కువాఁడు. అంధకార=చీఁకటియందు. అంధకారాతి=శివునకు. పావకతనూజుండు (అగ్నిపుత్రుఁడు) కుమారస్వామి.

౨౬. తూలిక=చిత్తరువువ్రాయు కుంచె. ప్రత్యుషః=ప్రాతఃకాలమున.

బరమో, ప్రస్థతురంగశీర్ష విచల న్మాంజిష్ఠ సచ్చామరో।
త్కరమో, నానుదయారుణప్రభ, సముత్సారించు మీమసఃఖచుల్॥ ౨౬॥

స్ర॥ ధ్వాంతధ్వసంవిధత్తే నతపతి, రుచిమా న్నాతిరూపం వ్యనక్తి।
న్యక్త్వం నీత్వాపినక్తం నవితరతితరాం తావదహ్నాస్త్రీవ్రమంయః।
సప్రాతర్మావిరంసీ దశకలపటిమా పూరయన్యన్మదాశా।
మాశా కాశావతరణ తరుణ ప్రక్రమోర్క ప్రకాశః॥ ౨౭॥

మ॥ తమము బాప్రను దాపమీను, రుచిమంతంబు న్గదున్వ్యక్తి రూ।
పము౯ జెంది పదు, రేయడంచియు పగల్భాసిల్ల నీదంత, య।
ర్యము తేజం బసమగ్రము న్గగనదిగ్వ్యాప్త్యాది తారుణ్య వి।
భ్రమ విభ్రాజిత మీప్సితంబులు దినారంభంబున న్నించెడు౯॥ ౨౭॥

స్ర॥ తీవ్రం నిర్వాణహేతు, ర్యదపిచ విపులం యత్ప్రకర్షేణచాణు,।
ప్రత్యక్షం యత్పరోక్షం, యదిహ యదపరం, నశ్వరం శాశ్వతంచ।
యత్సర్వస్యప్రసిద్ధం జగతికతిపయే యోగినో యద్విదంతి।
జ్యోతిస్తద్ద్విప్రకారం సవితురవతువో బాహ్యమాభ్యంతరంచ॥ ౨౮॥

మ॥ ఎదితీక్ష్ణంబు, విశాల, మైంద్రియక, మిందే, దధ్రువం, బీజగ౯।
బెది సర్వంబు నెఱుంగు, బాహ్యమది, ముక్తిశ్యం, బణిష్ఠంబు, దు।
ర్విద, మాముష్మికము, స్థిరంబు, మునిసంవేద్యంబు, నాభ్యంతరం।
బది సారంబగు తేజమార ద్వివిధం బానందము న్మీకిడు౯॥ ౨౮॥

స॥ రత్నానాం మండనాయ ప్రభవతినియతో ద్దేశలబ్ధావకాశం।
వహ్నౌ ర్దానావిదగ్ధుం నిజజడిమతథా కర్తుమానంద మిందోః।
యత్తు త్రైలోక్యభూషా విధిరఘుదహనం హ్లాదివృష్ట్యాశుతద్వో।
బాహుళ్యోత్పాద్యకార్యా ధికతరమవతా దేకమేవార్క తేజః॥ 30॥

---

౨౬. రింఖా=డెక్కలు. ప్రస్థ=ముందు నడుచు. మాంజిష్ఠ= ఎక్కువ రొఱు
పుతోఁగలియుఁ బచ్చరంగు. అరుణ=సూర్యుని.

౨౭. వ్యక్తి=స్ఫుటత్వమును, అది=విభ్రాజితము. యౌవనముతొక్క ఆరం
భమునందలి విలాసముతోనొప్పినది.

౨౮. ఐంద్రియకము=చూడఁబడునది ఇందు=ఐహికము. ము. క్తిశ్యంబు=(ముక్తి)
ఆధ్యాత్మికాది తాపశాంతిచేత, (ఈశ్యంబు) పొగడఁదగినది. అణిష్ఠంబు=
సూక్ష్మతమము. దుర్విదము= అప్రత్యక్షము. ఆముష్మికము= పరలోకమంద
లిది. మునిసంవేద్యంబు=యోగులకు గోచరము.

మ॥ రతనంబు ల్ఖచితంబు లెందవునదే రంజిల్లు, సప్తార్చి సం।
తత జీర్ణాటవు లేర్చుఁ,గూర్చు సకలానందంబు శీతాంశుఁ డ,।
ద్భుత మర్కాభ, త్రిలోకభూష, యఘముల్దూలించు, వృష్టిన్ముదు।
ద్గతిఁ గావించు, నదర్కుచే బహుళ కృత్యంబద్ది ప్రోచున్నినున్॥౩౦॥

స్ర॥ మీలచ్చక్షుర్విజిహ్మ శ్రుతిజరఠరసనం నిఘ్నితఘ్రాణవృత్తి।
స్వవ్యాపారాక్షమత్వక్పరిముషిత మనః శ్వాసమాత్రావశేషం।
విస్రస్తాంగంపతిత్వా స్వపదపహరతా దశ్రియం వోఽర్కజన్మా।
కాలవ్యాళావలీఢం జగదగద ఇవోత్థాపయన్ప్రాక్ప్రతాపః॥ ౩౧॥

మ॥ విగతార్థగ్రహపాటవేంద్రియము, నావిర్భూత నిశ్వాసి, మం।
దగతిం, జేష్టలుడక్కి బుద్ధిసెడి, వాచాహీనమై దీనమౌ।
జగము న్కాలభుజంగదష్టముఁ జికిత్సన్వేగఁ బ్రత్యర్థితం।
బుగఁ జేయంగల వెజ్జులోయనని నస్ఫూర్తుల్ సిరుల్మీకిడున్॥ ౩౧॥

స్ర॥ నిశ్శేషం నైశమంభః ప్రసభమపనుద న్నశ్రులేశానుకారి।
స్తోకస్తోకాపనీతా రుణరుచిరచిరా దస్తదోషానుసంగః।
దాతాదృష్టింప్రసన్నాం త్రిభువననయన స్యాశుయుష్మద్విరుద్ధం।
వధ్యాద్బధ్నన్స్వసిద్ధాం జనవిధిరపరః ప్రాక్తనోర్చిఃప్రచారః॥ ౩౨॥

మ॥ ఇవమశ్రు ప్రతిమంబు సర్వము నశింపించు న్వడి, న్రస్తిమం।
బవలం ద్రోచెదు నించుకించుక, యదోషాసంగ, మత్యచ్ఛదృ।
ష్టివదాన్యంబు త్రిలోకనేత్రములకు, న్సిద్ధాంజనంబో యనన్।
సవితృప్రాక్కర సంప్రచార మహితోత్సాదాస్పదంబయ్యెడున్॥ ౩౨॥

౩౦. ఖచితంబులు=తాపఁబడినవి. సప్తార్చి=అగ్ని. సంత=టవులు=ఎడతెగని రొంపుటడవులు. ఏర్చున్= కాల్చును. ముదుద్గతి=సంతోషాతిశయము. బహుళకృత్యంబు=పెక్కువస్తువులు చేయు పనులుచేయునది.

౩౧. విగతా= ఇంద్రియము, రంగు, సద్దు, చవి, తావి, తాకు, తెలియఁజాలని కన్నులు, చెవులు, నాలుక, ముక్కు, తోక్కయుఁగల, కాలదష్టము= వేళ యను నల్లత్రాచుగఱచిన, వేగన్, ఉదయమున, ఇనస్ఫూర్తులు=సూర్యకిరణములు.

౩౨. ఇవము=మంచు. (అ)దోషా=రాత్రియను, దోష= దుర్గుణములయొక్క, సంగ+అసంగ=కూడికను, పోగొట్టునది. వదాన్య=దాత. సవితృ—చారము=సూర్యుని యుదయపుకిరణముల ప్రసారము. అహితోత్సాదాస్పదంబు= కీడుఉడిగించుహేతువు.

స్ర॥ భూత్వా జంభస్యభేత్తుః కకుభిపరిభవా రంభభూమ్నస్సభర్త్రీభానో।
శ్రీభ్రాన్త్యా బభ్రిభావం ప్రసభమభినవాం భోజజృంభా ప్రగల్భ్యా।
భూషాభూయిష్ఠశోభా త్రిభువనభవన స్యాస్యవై భాకరీయా।
విభ్రాంతిం భ్రాజమానా విభవతువిభవో ద్యోతయే సావిభావః॥ ౩౩॥

ఉ॥ ప్రాచినిదోఁచి, శుభ్రరుచి ప్రాభవమూఁచి, కుసుంభదంభముం
ద్రోఁచుచు నేఁడు, బూఁచుమ సకోజనిమించఁగ, లోకలోచనా
సేచనక త్రిలోక గృహచిత్రవిభూషణమై, సువిభ్రమ
శ్రీచయ రాజితంబగు మరీచియనీచత దాఁచ నేర్చెదుఁగాక॥ ౩౩॥

స్ర॥ సంసక్తం సిక్తమూలా దభినవభువనో ద్యానకౌతూహలిన్యా
యామిన్యా కన్యయేవా మృతకరకలశా వర్జితేనామృతేన।
అర్కాలోకః క్రియాద్వో ముదముదయశిర శ్చక్రవాళాలవాలా
దుద్యన్బాలప్రవాళ ప్రతిమరుచిరహః పాదపప్రాక్ప్రవాళః॥ ౩౪॥

మ॥ అలరాత్ర్యంబుజనేత్ర, నూత్నభువనో ద్యానాశనో, ప్రాక్కుభృ
ద్వలయావాలము, యామినీకరఘటోపాత్తామృతాసేచనో
జ్జ్వలముం జేయఁగ, విద్రుమాభ దినవృత్త ప్రాక్ప్రవాళంబు నా
విలసిల్లు న్రవిభామ, మందునెది, ముద్విస్తారి మీకద్దియా॥ ౩౪॥ [సశేషము.]

---

౩౩. శుభ్రరుచి=చంద్రునియొక్క. ఆసేచనక=చూడ, నుడుంగని తనివి గలిగించునది. సువిభ్రమ శ్రీచయ రాజితంబు=మిక్కిలి విలాసముల, లేక యథార్థజ్ఞానముల సమృద్ధుల గుంపుల నొప్పినది. దాఁచక=రక్షించుటకు. నేర్చెదుఁగాక=నేరుచును గాక.

౩౪. ప్రాక్కు—వాలము=పొడుపుగుట్టల మండలమను గుంట్రమగు పాదును. యామి...జ్జ్వలము=చంద్రుఁడను, రాత్రి చేరి, బిందెతో గ్రహింపఁబడిన సుధయను నీటితోఁ దడుపుటచే నొప్పుదానినిగా. విద్రు......ళంబు=పగడముఁబోలు పగలను చెట్టు మొదటి చిగురు.

ఆకొండి-వ్యాసమూర్తిశాస్త్రి.

H. R. H. The Prince of Wales.



శ్రీ విక్టోరియా మహారాజ్ఞీ యిండియా
చక్రవర్తినిగారి జ్యేష్ఠపుత్రులగు
ప్రిన్స్ ఆఫ్ వేల్సు యువరాజుగారు.

(౫౨)

GOD BLESS HIS R. H. THE PRINCE OF WALES INDIA VISIT.

ఉ॥ శ్రీలసమస్తలోకములఁ జిత్రముగాసృజియించి పెంచుచున్।
హాళిగ నండపిండ మహదండములన్ గయిదండపోలికన్।
లీలతనుంచునాఘనునిలోకుఁడు గారణకార్యహేతువం।
శీలుడునైన దేవుడు వశీకృతదేహసుసౌఖ్యమాయువుల్।
చాలగనిచ్చి రాజ్యరమజాలుగ నెచ్చెదునట్లుఁ జేయగా।
నేలుచునుండుఁగాక ధరనీరధిసోములునుండుదాకఁదాఁ।
బాలనసేయుచున్న సిరిపాణిగ క్వీన్ విక్టోరియాధరా।
శ్యాలయకాదిపుత్రుఁడు సెబాస్సన ప్రిన్సఫువేల్సుధీరుడై॥

కం॥ ఘనమైనతల్లియాజ్ఞన్।
మనముననిడితగినజనసమాజముతోడన్।
జనుదెంచెఁగనులపండువు।
గనుఘనుడైయధికసౌఖ్యకరుడై కీగన్॥

కం॥ పొందుగలండన్ బ్రాగ్గిరి।
నందుదయమునొందిసుందరార్కు శిచంద్ర।
బిందిరకుమఁ దిరంబుగు।
హిందూరాజ్యేంద్ర ముఖికి నింపొందంగన్॥

కం॥ హిస్ రాయల్ హైనెస్ దీ।
ప్రిన్సఫువేల్సను ప్రభుండుఁ శ్రీతిగ సిరికిన్।
లోట్జ్ ఫ్లవర్ ఖ్యాతిగనెన్।
లాస్జిన్నదు శేకనుండు లోకములోనన్॥

సీ॥ ఏరాజురాకకు హిందూస్థానేంద్రిర యూహింపుచును సొంపునింపుగనెను।
రేమహాప్రభుఁగోరి రేలికశెల్లరు నేప్రొద్దుఁగోర్కు లీడేరఁగనిరి।
రేసుగుణాకరునెల్లవారునుఁ జూడ నిచ్ఛయించిరిమతి స్వేచ్ఛగనుచు।
నేమహాసరసునిఁగాంచి చెన్నపురీసతిరతులచే వాసిఁగనియె।

నట్టిజగ బెట్టి క్టోరియాకుఁబట్టి।
నెట్టివారలుఁజూచి యేమేమివాంఛి।
తెములుఁ గాంచికోలచ్చికిఁ దమ్ములగుచు।
వారలనుతింపఁదర మెయెవ్వారికైన॥

వ॥ మఱియు నాప్రభుప్రవేశంబుగలిగిన నీదేశంబున॥

సీ॥ మూఢు లెల్లను జ్ఞానరూఢులై నెగడిరి దీను లెల్లను ధనాఢ్యులైరి।
పేదఱికమునకు బీడలై రందఱు ధనధాన్యసంపదల్ దనరఁగనిరి।
శత్రులెల్లెపల సుమిత్రులై కరుణకుఁ బాత్రులై సుగుణసుస్తోత్రులైరి।
దుర్మార్గులెల్లరు సన్మార్గులై రిలవిరసులెల్లను మఱిసరసులైరి।

తే॥గీ॥ క్వీనువిక్టోరియాదయావృష్టిఁదడిసి।
చల్లనైయుండి యనునైన సమయమునను।
తనదుసుగుణములనెడి విత్తనములిందు।
సంకురములెత్త నెగఁజల్లె శంకలేక।
రసికతాయత సస్యసారస్యమగును।
మనకు యువరాజభద్రుడై ఘనతఁగనుచు।
మందుసామ్రాజ్యమునకుఁ బెంపొందుచున్న।
ప్రిన్సుయూవ్వేల్సుగారికిఁ బ్రియములొదవ।
నాయురారోగ్య పుత్రపౌత్రాభివృద్ధి।
సిష్టసిద్ధియు రాజ్యసమృద్ధిబుద్ధి।
నద్దిరంబుగనొసగి దేవాదిదేవు।
డాదరముఁదోప రక్షించు మోదమలర॥

శహనరాగము ఇంగ్లీషునోట్సువలెఁ జదువవచ్చును.

గాడ్ బ్లెస్ హిజ్ రాయల్ హైనెస్ దీప్రిన్సఫ్ వేల్సు
గూడ్ రోడ్ టూదీసెన్ సుజాయ్ ఫుల్ ఫ్లవరఫ్ వేల్సు

జనంబునన్ ధనంబునన్ ఘనంబునన్ జనావనం।
బునన్ గనన్ వినన్ మతిన్ ఘనంబగున్ జగంబునన్
గానలోలుడున్-సం-ధానశీలుడున్ । దీనపాలుడున్- సు-జ్ఞానజాలుడున్।
సరసత చతురత సువిహిత। గురుతఘనత చరితయుతుని॥

వ॥ ఇట్టి శ్రీమహారాజ్ఞి యాజ్ఞాపరిపాలన జ్ఞానాకరుండును మాతృ హృదయా
నందకర వినయ విధేయ సుకుమార కుమారుండును రాకుమారుండును కు

మారసమాన విజయవైభవుండును సమస్తసంస్థానాధికార లక్షణ విచక్షణ రక్షణాయత గాంభీర్యౌదార్యస్థైర్య ధైర్యసర్వకార్య నిర్వాహక లౌకిక జ్ఞానసంభవుండును నగు హి-రా-హై-దీ-ప్రిన్సప్ వేల్సు యువరాజగారి హిందూదేశ సందర్శనానందులరై సకలమండ లమండనాయమానంబగు చెన్నపట్టణంబునకు విజయంబొనరించి యచ్చటి యద్వందముల కన్నులపండువుగ నిండుపేరోలగంబుండుదం డిదినంబున నానత్ప్రభునకు నిత్యశుభాభివృద్ధిసూచకంబుగ సీగోదావరీమండల రాజమహేంద్రవరంబున నిందిరాసుందరీమణికి నానందమందిరంబన నొప్పు చందిరి మెప్పువడయు గొప్ప జెప్పదరంబుగాదు. ఆ విశాల శాల సకలకలావిలాస నివాస చిత్రవిచిత్ర కల్పనాకల్పానల్ప ప్రభావసహితంబై రంభాస్తంభ నారికేళ చూతాది మంగళపర్ణాంచిత సకల కుసుమాభి రామాలంకృతంబై విరాజిల్లు నాకాయమానంబు దేవనికాయకాయ్యమాన సమానంబై యసమానంబగు మానవానేక సహస్రమాన సమావేశప్రవేశ సమర్ధంబగుచుయుండ నొక దండబహువిధ సంజాత గుణరవంబులకు మించెడి మించుల మించుసంచుదేలించు బాణసంచులు నంటరానిమంటలు కంటికింపగుచు మింటికెగసి యొడిసిమిడిసి భగ్భుగ్ధాం ధమిల్ కలిల్లు పెలిల్లనుచు ఛటచ్ఛట పటపటపతేలునం బగిలి సీత్కారపూత్కారాంతరాంతరంబులుగఁ బరిణమించు మిణుంగుకణంబులం గనినఁ బ్రపంచ నిర్మాణ విచక్షణదక్షుండగు జగత్ప్రభుకుం డాయువరాజ సంబంధ మహోత్సవసమయంబునం వర్షించు కాంచనపుష్పవర్షం బనం దగియుండె వివిధవర్ణ కాచపాత్రలకు వెలింగెడి దీపావళింగనిన జయలక్ష్మి యమ్మహారాజునకు సర్వదిగ్విజయార్థ సంసిద్ధికినయి నవరత్న పళ్ళేరంబుల నీరాజనంబులిచ్చెడి జాడగఁజూడఁదోచుకర్యో నొక కడ పుడమి పడతి జయజయశబ్దంబుల నుడివెడి వడువున గడబిడజన సుడువులును ఇందుకు ద్రోడునిశై యొకవంక కలంక పంకజాక్షులు నిశ్శంక తకధి క్తతధి గణఘణం ఘణఝణంఝణధ్వనులంగలసి మెలసి మృదు మధుర వచన రచనాగాన నటనాది విశేషంబులుంగలిగినట్టి మహాసభకు నగ్రేసరులగు సివిల్ జడ్జి డెసివోలెంటు- మే- బార్కిటు దొరగారును సబ్ కలెక్టరు యించార్జి కలెక్టరు హ్లవ్వార్సు బాల్- మె- జాన్ కెల్సాల్ దొరగారును పోలీసు సూపరింటెండెంటు కేపటన్ పోర్చస్ దొరగారును క్రైస్తవమతబోధకగురువులగు రెవరెండు స్మిద్దుదొరగారును పెకపరెడ్ సబుజడ్జి సామినేని వేంకటాద్రి

నాయనింగారును యీయనసహోదరులును సబుజడ్జియునగు సామినేని రంగయ్యనాయనింగారును డిస్ట్రిక్టుమునసిఫ్ కొలా పురుషోత్తమయ్యగారును సబుశెరస్తాదారు భారు రామారావుపంతులుగారును యింకననేకయూరోపియనులు నేటివుజెంటిల్మనులు జమీందారులు నుద్యోగస్తులు వర్తకులు మొదలగు జనులు గొప్పగుమింగూడుటకు హేతుభూతుడగు ప్రిన్సఫ్వేల్సుగారీయిండియాకు రెండవమారాగమనుండయి సౌఖ్యముగ దరిగనుండు నట్లు నీశ్వరుండుఁ గరుణించుగాకాయని బహువిధంబులఁ బ్రార్థించుచుండెద.

ఇంక నాక్కొ మహానందకరంబగు విశేషంబొండెదు వినుండు. మనమహారాజ్ఞిగారి రాయల్ఫేమ్లిలో చేరినవారును నవీనముగా మన మద్రాసు గార్నరుగావచ్చినవారును నగు డ్యూకఫ్ బకింగుహాం అండుచాండాస్ గారను ఘనుండు నీశుభావసరంబునందే చెన్నపట్టణంబునకు విజయంబొనరించి రిదివరకెన్నండు నిట్టి మహనీయ సమ్మిశ్రమునిం గాంచని యీపట్టణాంగన కట్టి మహాపురుషుని చెలిమికలిమికిని మన ప్రెసిడెన్సీ జేసికొనిన భాగ్యమునకును మనము మిగుల సంతసించవలసియున్నది ప్రిన్సఫ్వేల్సుగారు మన యిండియా యాత్రావలంబను లయినతోడన శుభసూచనగా నిట్టిగార్నరుగాను మనలకు లభించుటకు మహానందకరంబగు నాక్కొ విశేష కారణంబుఁ దోచెడి నదెట్టిదియన మనదేశంబు రాణిగారి దయావృష్టిచేఁ దడిసి చల్లనై యును నగుసమయంబునఁ దనపెనుకొమరుని గొనములను విత్తనములఁ నిచ్చట నెల్లెడల నెగఁజల్లించుటచే వాని వృద్ధికినై నిర్మల వ్యవహారోదకాధారంబు వలయుఁగావునఁ బెరవారలందు కబాధ్యులనర్హులని తొంచి కాబోలుఁ దమరాయల్ ఫేమ్లిసంబంధుల నిచ్చటికి పెంటనె పయింటుమెంటుఁ జేసిరి. ఆహహ. మనరాణిగారి చమత్క్రియాతిశయంబగు దీర్ఘాలోచన గోచరంబును మనము వేనోళ్ళఁ గొనియాడందగియున్నది. ఇంక మన గార్నరుగారివలన మనకుఁగలుగు ఫలములను గదా మన మెదురు చూడవలయునని విన్నవించు.

చిలంబి - ఆదినారాయణప్ప.

ఆంధ్రకవులచరిత్రము, మధ్యకవులు. (౨౮౮-పుట శేషము.)

రాజసంస్థానమునందుఁ దనకుఁగలిగిన యనాదరణచేత కుపితుఁడయి యే నృసింహకవి తన మాంధాతృ చరిత్రమునం దీక్రింది రాజదూషణ పద్యమును జొప్పించె నని చెప్పుదురు—

సీ॥ ఆందోళికలయందు నంతరచరులైన సవికృతాకృతుల పిశాచజనులు
పరకరాళంబులై ప్రార్థింపఁ గనుఁగొని వారె త్తకుండు జీవచ్ఛవములు
వాలుబీజనములఁ గ్రాలుచుఁ బేఁగకు నంటిని ఖరవర్త్తు లాండజములు
వేత్రపరంప రావిలకంటకాకృతిఁ జేరఁబోరాని బర్బూరతరులు
శంఖనాగస్వర స్వరశ్రవణసమద
విస్ఫుటచ్ఛత్ర విస్ఫారితస్ఫటాక
విష్టపవవైద్య వశవర్తి దుష్టఫణులు
ప్రభుదురాత్ముల నెవ్వాఁడు ప్రస్తుతించు.

అయినను పయికథ యుతికలివారిచేత నెవ్వరిచేతనో కల్పింపఁబడినట్లు తోఁచుచున్నది. ఆంధ్రకవితా పితామహుఁడైన యల్లసాని పెద్దన్న యంత యసూయాగ్రస్తుఁడగుటకుఁ దగిన కారణమేదియుఁ గానరాదు. కవికర్ణరసాయనము నుత్తమమీఁద మంచిదేయగుఁనను, పెద్దనార్య కృతమయిన మనుచరిత్రమునకంటె నేవిషయమునందును గుణాతిశయము గలదికాదు.

గీ॥ యతివిటుఁడుగాక పోవు టెట్లు మదీయ
కావ్యశృంగారవర్ణనా కర్ణనమున!
విటుఁడు యతిగాక పోరాదు వెస మదీయ
కావ్యవైరాగ్య వర్ణనాకర్ణనమున.

అని నృసింహకవి తన కవిత్వసామర్థ్యమునుగూర్చి గ్రంథాదియం దాత్మస్తుతి చేసికొనియున్నాఁడు. మఱియుఁ దక్కినకవులవలెఁగాక కుకవిదూషణయుఁ జెక్కుపద్యములతోఁ జేసియున్నాఁడు. కాఁబట్టి యితఁడు స్వాతిశయభావము గలవాఁడయినట్టు కనుపట్టుచున్నాఁడు. ఇతఁడు నియోగిబ్రాహ్మణుఁ డయినను భట్టపరాశరాచార్యుల శిష్యుఁడై వైష్ణవ మతమునం దధికాభిమానము కలవాఁడై యుండెను. మాంధాతృ చరిత్రము విశేషభాగము దీర్ఘసమాస సంస్కృత పదభూయిష్ఠముగా నున్నను బహుస్థలములయందు తెలుఁగుపదములతోను చక్కని లోకోక్తులతోను గూడఁగూడి యున్నది. చేసినవర్ణనము లనేకములు హృదయాహ్లాదకరములుగా నున్నవి. కవిత్వమునం దక్కడక్కడఁ గవిత్రయమువారి ప్రయోగములకు విరుద్ధములైన ప్రయోగములు కానఁబడుచున్నవి. ఈకవియొక్క కవననైపుణిని జూపుటకయి కవికర్ణ

రసాయనములోని కొన్ని పద్యముల నిందుదాహరించుచున్నాను—

శా॥ ఏణీలోచన లాత్మవక్త్రరుచిచే నేణాంకసౌభాగ్య మ
క్షీణప్రౌఢి హరింప క్రోధపరిసంకీర్ణేంద్ర నీలోపల
శ్రేణీనిర్మల కుట్టిమంబుల పయిన్ శీతాంశుఁడుం జేదరై
ప్రాణాధారము పడ్డచుట్లు ప్రతిబింబవ్యాప్తి చూపెం దగున్.—అ. ౧.

ఉ॥ గర్భముసిల్చి కుక్షియధికంబుగఁ గానఁగవచ్చి క్రక్కునన్
దుర్భర తీవ్రవేదనలఁ దూలుచుసోలుచు నేలవ్రాలఁగా
నర్భకుఁ డొక్కఁ డయ్యెనకులాగ్రణి గర్భ మగల్చికొంచు నా
విర్భవమొందె భూజనులు విస్మయమగ్నులు గాఁగ నయ్యెడన్.— అ. ౧.

క॥ కాకేమి తన్నఁ దిట్టెనె?
కోకిల తన కేమి ధనము కోకొమ్మనెనే?
లోకము పగయగుఁ బరుసని
వాకునఁ జుట్టమగు మధురవాక్యమువలనన్.—అ. ౨.

ఉ॥ ప్రౌఢవు గాన నీపలుకుపోలదు కాదనరాదు గాక యా
పీడని తాపవేదల వేఁగెడు చెన్నటి మేనఁ బ్రాణముల్
కూడి వసింపనోర్వ వివిగో చనుచున్నవి రేలప్రీడయుం
గ్రీడయు నాకుహారమును గీరముఁ జాతము గీతముం బెలీ.—అ. ౩.

మ॥ పటికిస్నాన్నర్పిన లీలఁ జందనముఁ బైఁబైఁ బూయ నంగారక
చ్ఛటలం గాచు తెఱంగునం జిగురుసెజ్జం బొర్లఁగా నప్పట
స్ఫటికం జేరఁగనిల్చిన ట్లొడలిపైఁ బన్నీరు చల్లంగ ను
త్కటమ రొయ్యం బెను కాఁక బంగరుసలాకంబోలు నబ్బాలకున్.—అ. ౩.

గీ॥ తొట్రుకొను నడ్గులును వెడ ద్రొక్కుపల్కు
లుల్లముల నిగ్గెలుంగమి యును ఘటించి
జవ్వనులకును మరల శైశవముఁ దెచ్చె
వారుణియ నెట్టి సిద్ధౌషధీరసంబొ.—అ. ౪.

ఉ॥ లజ్జకుఁ బాపు శీలముఁ గులంబువడి న్వాదింపంచు సూనృతం
బుజ్జనసేయుఁ జేయుమొగి మోటమిఁ దూలుచుఁ బాతకంబులన్
మజ్జనమార్చు నార్చు నభిమానము రోఁతలకియ్యకొల్పు నీ
ముజ్జగమైనఁ ద్రిప్పుఁ దుదిముట్టుకు నా ధనకాంక్ష యేరికిన్.— అ. ౫.

ఉ॥ ఏకడఁ బాప్పునో సుకృత మెచ్చటడాగునొ తృప్తిరెప్పుడో

పోకడ శాంతి కెందడఁగిపో వృథా సౌఖ్యము మాన మేమి యూ
నో కృపయెట్లు మాయమగునో యశ మేగహనంబుదూఱునో
లోకమునం దెఱుంగ మొకలోభ మెదిర్చినమాత్రఁ జిత్రమై.—ఆ. ౫.

ఉ॥ ఖండసుధాకరాలికలు గాఢవిరక్తిఁ దపస్విశిష్యలై
యుండిరి పూఁవుదప్పటుకు నల్లమురోసి రతీశుఁ డిక్షుకో
దండముఁ బువ్వుబాణములదండముఁ బాఱఁగవైచి చేతులన్
దండమునుం గమండలువుఁ దాలిచి మస్కరిగాకయుండునే.—ఆ. ౬.

కంసాలి భద్రయ్య.

కృష్ణదేవరాయుని కాలములోఁ గంసాలి భద్రయ్యయను నొక స్వర్ణకారకవి యుండెననియు, అతఁడు రాయలవారి యాస్థానమునందుండిన యష్టదిగ్గజములలో నొకఁడనియు, కొందఱు వ్రాసియున్నారు. అతఁడు సరసమనోరంజనమను ప్రబంధమును రచియించెనని కొందఱు చెప్పుదురుగాని యాగ్రంథ మిప్పుడెక్కడను గానరాకున్నది. సరసజనమనోరంజనములోనిదని బ్రౌన్ దొరవారి ఛందస్సునం దీక్రింది పద్య ముదాహరింపఁబడి యున్నది—

ఉ॥ ఎన్నఁడు నేరిచెన్ జిలుక లీచెలికన్నులు, కారుకమ్ము ల
న్నన్న కురుల్, పిఱుందు బటువై పటువైఖరి గైకొనెంగదే,
మొన్నగదమ్మ మిన్నుమొన మొల్కలు నేఁడిదె ముద్దులాడి లేఁ
జన్నులు గొప్పలై పయిఁటు సందున దాగుడుమూతలాడెడున్.

ఈపద్యమును రాయలవారి యాస్థానములోఁ జదివినప్పుడు రామకృష్ణకవి మొల్కలని ప్రయోగించినందు కాక్షేపించెననియు, అంతమీఁద నాకరు దానికి సమాధానముగా నీక్రిందిపద్యమును జెప్పిరనియు, బ్రౌన్ దొరవారు సంపాదించి చెన్నపురి రాజధానిలోని ప్రాచ్య లిఖితపుస్తక భాండాగారమున కిచ్చిన చాటుపద్య మంజరిలో వ్రాయఁబడి యున్నది—

చ॥ వెలగకు వెల్గయంచు సరవిన్ జటికొండ నృసింహుఁ డాడఁగా,
మొలకకు మొల్కయంచుఁ గవిముఖ్యుఁడు భద్రయ పల్క దోసమా?
బళిబళి! మంచిమాటరొ! ప్రబంధము నాజలరాశి దానిలో
పల నెరుసుల్గణింతురె యపారముతో మణులెల్లనుండఁగన్?

జటికొండ నృసింహుఁడు వెలగకు వెల్గయనియు, అగసాలె రుద్రయయను నాతఁడు

మొలకకు మొల్కయనియు, అపప్రయోగములు చేసిరని యప్పకవి చెప్పిన యీ పయిపద్యము వినకొండలో గుంటుపల్లె భాస్కరునివద్దఁ గందుకూరి రుద్రయ్యగారు చెప్పిన ట్టీక్రిందిపద్యములలో వ్రాసియున్నాఁడు—

"చ॥ కొలఁదిగ మున్ను చెప్పెఁ జలికొండ నృసింహుఁడు వెల్లయంచు నీ
వల నగసాల రుద్రపనువాఁడును మొల్కలటంచుఁ గూరిచెం
దెలియక కొండతిట్లు వికృతిం బదమధ్యమునన్ లకార రే
ఫల తలపై యకారమును బాపుసురార్యులు నవ్వునట్లుగన్.

వ॥ ఇందులకు వినకొండలో గుంటుపల్లె భాస్కరయ్యగారి సమ్ముఖమందుఁ గందు
కూరి రుద్రయ్యగారు చెప్పిన పద్యము.

చ॥ వెలగకు వెల్లయంచు సరవిం జలికొండ నృసింహుఁడాడఁగా
మొలకకు మొల్కయంచుఁ గవిముఖ్యుఁడు రుద్రయపల్క దోసమే?
భళిభళి మంచిమాటరయ ప్రబంధము నాజలరాశియందు లో
పల నెరసుల్గ్రహింతురె యపారము లా మణులెల్ల నుండఁగన్॥"— అప్ప
కవీయము, పంచమాశ్వాసము.

దీనినిబట్టి చూడఁగా సరసమనోరంజనము లోనిదన్న పయిపద్యము భద్రయ చెప్పినదిగాక రుద్రయ చెప్పినదనియు, అతఁడు కృష్ణదేవరాయలకాలములోఁ గాక గుంటుపల్లె భాస్కరునికాలములో నుండెననియు, స్పష్టపడుచున్నది. కాఁబట్టి కృష్ణదేవరాయని కాలములో భద్రయ్యయను కవి యున్నాఁడో లేఁడో యనికూడ సంశయింపవలసియున్నది. పయిని జెప్పిన లిఖితపుస్తక భాండాగారములోని చాటుపద్యములలోనే సరసమనోరంజనము లోనిదయినట్లుగా నీక్రిందిపద్యము కూడ వ్రాయఁబడియున్నది—

సీ॥ కొప్పునఁ జుట్టిన గొజ్జంగివిరిదండ నటనతో వీపున నాట్యమాడ,
బటువైన ముత్యాల పాపటవిరజాజి తీరుగాఁ జెంపలఁ దిమురుగట్ట,
ధగధగద్ధగలచేఁ దనరుకెంపులతాళి సరులతోఁ బెనఁగొని చౌకళింప,
గబ్బిగుబ్బలమీఁది కస్తూరిచెమటలఁ గరఁగిబాసనలచేఁ గ్రమ్ముకొనఁగ,
వింతమాటలతేటల విధుఁగూడి
కాంతరతికేళి మిక్కిలి గారవింప
దప్పితీఱంగ నధరామృతములొసఁగి
చంద్రబింబాస్యమగలాగుసలిపెనపుడు. [సశేషము.] కం, వీరేశలింగము.

జంతుస్వభావచరిత్రము. (౨౮౪-పుట శేషము.)

ఇంతవఱకును పిల్లిజాతిలోఁ జేరిన జంతువులనుగుఱించి కొంత వ్రాసియున్నాను. ఇఁక కుక్కజాతిలోఁ జేరిన జంతువులనుగూర్చి వ్రాయవలసియున్నది. అయినను కుక్కజాతి జంతువులవిషయమయి వ్రాయుటకు ముందుగా నీరెండుజాతుల జంతువులకును మధ్యగానుండి సంబంధమును గలిపెడి యింకొక జంతువునుగూర్చి తెలుపుట యావశ్యకము. రెండు జాతులకును పొత్తుగలిపెడి యీజంతువు దుమ్ములగొండి యనఁబడును. దీనికే కొరనాసిగండని మఱియొక పేరుగలదు. దీనికి ముందటి కాళ్ళు పొడుగుగాను వెనుకటి కాళ్ళు కుఱుచగాను ఉండును గనుక దుమ్ములగొండు భుజముల వద్ద ఎత్తుగానుండి తోఁకవైపున క్రమక్రమముగా పల్లముగానుండును; మెడ మిక్కిలి కుఱుచయినది. దీని దౌడలును దంతములును మిక్కిలి బలిష్ఠములయినవి. కాఁబట్టి దుమ్ములగొండు దిట్టముగా బలిసిన యాఁబోతుయొక్క తొడయెముకవంటి బలిష్ఠమయిన యెమ్ముకను సహితము పండ్లసందునఁ బెట్టుకొని పటపటఁ గొఱికి యవలీలగా పిండివలె నమలివేయఁగలదు. దీనికాఁకలియు, జీర్ణశక్తియు నత్యధికములు. కాఁబట్టి యిది మాంసమును మాత్రమే కాక పయితోలును లోపలి యెముకలను గూడ తినియఱిగించుకొనఁగలదు. దుమ్ములగొండు యొక్క రూపము నీ ప్రక్కపటమువలనఁ దెలిసికొనవచ్చును.



దీనిదేహమునిండ రోమములు పొడుగుగా నుండునుగాని మెడమీఁద మఱీత పొడుగుగానుండి జూలువలె నేర్పడును. దీని రంగు కొంచెము నల్లచాఱలుగల బూడిద వర్ణముగానుండి శరీరముమీఁదను కాళ్లమీఁదను నల్లచాఱలుండును. దానికి తోఁక సమీపమునందలి యొకతిత్తియందు ఊరెడి యొక ద్రవపదార్థమువలన దుర్వాసన కొట్టుచుండును గాన, ఇతరజంతువులు దాని సమీపమునకు పోవుటకు రోఁతపడును. దుమ్ములగొండు రాత్రిచరజంతువయినను పగటిపూటకూడ నప్పుడప్పుడు సంచారము చేయుచుండఁగా దానినిచూడవచ్చును. అది సాధారణముగా కొండగుహలయందును కొండపగుళ్ళలోను వాసము చేయును. దానిముందటికాళ్ళు మిక్కిలి బలిష్ఠములు గనుక వానితో గోతులు త్రవ్వి కొన్ని సమయములయందది యాగోతులలో వాసము చేయును. దుమ్ములగొండు రాత్రివేళ మేత నిమిత్తమెంతదూరమయినను పోవును. ముందటి కాళ్లవి పెద్దవిగాను వెనుకటి కాళ్ళవి చిన్నవిగానును ఉండి కుక్కయడుగులవంటి యడుగులజాడలనుబట్టి యిది

సంచారము చేసిన స్థలమును సులభముగా తెలిసికొనవచ్చును. దుమ్ములగండ్లు గుంపులుగాకూడి వసింపక దేనికది ప్రత్యేకముగానుండును. ఇవి రాత్రులయందు వనమంతటను తిరిగి రోగములచేతఁ జచ్చినట్టికాని ఘాతుకమృగములచేతఁ జంపఁబడినట్టికాని జంతువులయొక్క కళేబరములలో రాబందులును నక్కలును పీఁకుకొనితినఁగా మిగిలిన భాగములను భక్షించును. రామబంధువులవలెనే యివియు కుళ్ళిదుర్వాసనకొట్టెడు జంతుకళేబరములను తినునుగాన, వాయువు దుర్వాసనలచేత చెడి విషమయము కాకుండ కాపాడుటకీజంతువులు మిక్కిలి యుపయుక్తములు. శవముల చొక్కలతో మాత్రము తృప్తిపొంది యుండక యివి కొన్ని సమయములయందు గ్రామసమీపమున వాసముచేయుచు గొఱ్ఱెలను మేకలను కుక్కలనుగూడ భక్షించుచుండుటచేత మనుష్యులకు నష్టమును కలిగించును. దుమ్ములగండు వధూసహితముగా బయలుదేరి తనపత్నిని గ్రామసమీపమున నొకపొదలోదాచి తాను మాత్రము గ్రామములోఁ బ్రవేశించును. అప్పుడు వీధులలోనున్న యూరకుక్కలన్నియు మొఱుగుచు వెంటఁబడఁగా అది తనభార్యయున్న పొదచెంతనుండి తాను ముందును కుక్కలు వెనుకయుఁగా పరుగెత్తునప్పు డాపెరపత్ని యదరిపాటునవచ్చి మీఁదపడి యాకుక్కలలో నొకదాని నీడ్చుకొనిపోవును. అటుతరువాత దంపతులొకచోట మరలఁగలిసికొని నాటి కాకుక్కమాంసముతో విందుకుడుచును. ఇది మిక్కిలి పిఱికిజంతువయినను పాఱిపోవుట కవకాశము లేక తిరుగఁబడినప్పుడు మిక్కిలి యపాయకరము నగును. దీనిని చిన్నతనమునుండియు పెంచినపక్షమున మచ్చికపడి కుక్కవలె యజమానుని వెంటఁ దిరుగును. ఆఫ్రికాఖండములోనుండెడు మచ్చల దుమ్ములగండ్లు మన దేశములో లేవు.

కుక్కజాతిలోని జంతువులు తోడేళ్ళును, నక్కలును, కొంకనక్కలును, కుక్కలును, అయి యున్నవి. ఈజాతి జంతువులకన్నిటికిని కాళ్ళకు నాలుగేసివ్రేళ్లుండును; బొట్టనవ్రేలు నేలతగులక వెనుకతట్టున పయికుండును. గోళ్లు పిల్లిజాతి వానికివలె పదునుగానుండక మొద్దుగానుండి ముడుచుకొనుటకు వీలులేనివయి యుండును. కొన్నిజాతుల పెంపుడుకుక్కలకు మాత్రము కాళ్ళకయిదేసివ్రేళ్ళుండును. ఇవి యన్నియు మాంసాహారమును తినెడు జంతువులేయయినను శాకాదులను సహితముతిని బ్రతుకఁగలవు. ఇవియన్నియు పసిపట్టునవియై సూక్ష్మదృష్టియు సూక్ష్మశ్రవణమునుగలవయి యున్నవి. వీనిలో నెల్లను తోడేలు ప్రధానమయినది.

తోడేలు.

తోడేలు పెద్దకుక్కయంతయుండును. శరీరమునందును తోఁకయందును గల బొచ్చు మిక్కిలి దట్టముగాను పొడుగుగానుఉండును. వర్ణము బూడిదరంగు మొదలుకొని నల్లరంగువఱకును వేఱువేఱు జంతువులయందు వేఱువేఱు విధముగా నుండును. ఈప్రక్కపటమునందు తోడేలుయొక్క రూపము చూపఁబడియున్నది.



ఇది యరణ్యములలోనే కాక యడవులు లేని ప్రదేశములయందును వాసము చేయును. తోడేళ్ళు మందలుగా నుండక యొంటరిగానో జంటలుగానో వాసము చేయునుగాని గొప్ప జంతువులవేటాడునప్పుడు పెక్కులు గుంపులుగాఁ జేరును. అవిచిన్న మృగములను పక్షులను చంపి భక్షించును. అవి గొఱ్ఱెలను, మేకలను, శిశువులను, ఎత్తుకొని పోవుటయే కాక మిక్కిలి యాఁకలిగొని యున్నప్పుడు పెద్దవాండ్రను సహితమెదిరించును. అవి గుంపుగాఁ జేరినప్పుడు గుఱ్ఱములను పశువులను గూడ చంపును. అవి యెక్కడను మేతదొరకనప్పుడు పుచ్చ్వాలు, నాచు, మొదలయిన శాకాహారమునుతినును. అవికొన్నిసమయములయందు లేళ్ళను, చెవులపిల్లులను, గుంటనక్కలను, కుక్కలను తఱిమిపట్టుకొనిచంపును. ఇవి మాయలమారి జంతువులు. కొన్నిసమయములయందు వీనిలోఁగొన్ని బొరియలలోనుకొండనెఱియలలోనుదాగియుండితక్కినవిబయలుదేరి లేళ్ళమందలు మొదలైనవానినితమమిత్రములు దాగియున్న ప్రదేశమునకు తఱుమఁగా దాగియున్న తోడేళ్ళు బొరియలలోనుండి పయికిదుమికి వానిమీఁదపడిదొరకినన్నిటిని మరణము నొందించును. అప్పుడాబంధుబృందమంతయుఁజేరి యాచంపబడినజంతువులపెండ్లిచుట్టములవలె సహపంక్తినిభుజించును. ఇవిగొఱ్ఱెల మందలమీఁదికి దాడివెడలునప్పుడు కొన్ని కావలికుక్కలతోఁ బోరాడుచుండఁగాఁ దక్కినవిపశుమేధము చేయుచుండునని చెప్పుదురు. ఒకనాఁడు కర్మభూమియైన యీభరతఖండములోనే వృకదంపతులు శిశుమేధయాగమునకు దీక్షవహించి ధర్మపత్నినిగ్రామబహిఃప్రదేశమునందొకపొదరింటఁగూరుచుండఁబెట్టి భర్తతానుమాత్రముయాగపశువును వెదకుటకై యొకగ్రామములోఁబ్రవేశించి పట్టపగలునడివీధిలోనాడుకొనుచున్న యొకశిశువునునోటఁగఱచుకొనిపరుగెత్తెననియు, అప్పుడుగ్రామములోనిచిన్నలును పెద్దలునుదానివెంటబడికొండవైపునకుపరుగెత్తఁగా

చేరువపొదలలో దాగియున్న వృకాంగన వెనుకనుండివచ్చి యాసందడిలోఁ దాను మఱి యొకశిశువు నెత్తుకొని పాఱిపోయెననియు, ఒక జంతుశాస్త్రజ్ఞుఁడు వ్రాసియున్నాఁడు. ఈదేశపుతోడేళ్ళు వేగమును సహనమును గలవయినందున వేటగాండ్రు గుఱ్ఱములమీఁద వానిని వెంబడించి బల్లెములతో పొడుచుట సాధ్యము కాదు. వేటకుక్కలు వానిని వెంబడించినప్పుడవి వేటకాఁడు దూరమగువఱకును పాఱిపోయి తరువాత వేటకుక్కలమీఁద తిరుగఁబడి యెదిరించి వానిని మరలవేటకానితో మొఱపెట్టుకొనుటకయి వెనుకకుఁబంపివేయును. ఈదేశపుతోడేళ్ళు అఱువది దినములు గర్భమును ధరించి బొరియలలోను గుహలలోను మూడు మొదలుకొని యెనిమిదివఱకును పిల్లలనుపెట్టును. పుట్టినప్పుడు పిల్లలకు కన్నులు మూతపడియుండును. చిన్నప్పటినుండియు పెంచినపక్షమున, అవియుకుక్కలవలెనే మచ్చికపడును. అరణ్యప్రాంతములయందలి గ్రామములలోని యూరకుక్కలు తోడేళ్ళతో బంధుత్వము కలుపుకొని పిల్లలను పెట్టుచుండుటయు నప్పుడప్పుడు సంభవించుచుండును. ఇట్లుకలిగిన యీసంకర సంతానము సాధారణపు కుక్కలకంటె నధికబలమును ధైర్యసాహసములను కలిగియుండును.

తోడేళ్ళు మనుష్యులవలెనే యుష్ణదేశములయందును శీతలదేశములయందును గూడ వాసముచేయును. యూరపుఖండమునందుండెడు ఘాతుకమృగములలో నెల్లను మిక్కిలి క్రూరములయినవి తోడేళ్ళే. అక్కడ పులులుగాని సింహములుగాని లేవు. ఇంగ్లండుదేశమునందిప్పుడు తోడేళ్ళు సహితము లేవు. తోడేళ్లు సాధారణముగా కుక్కయఱచినప్పుడుగాని డప్పుచప్పుడు విన్నప్పుడుగాని బెదరి పఱచెడు పిఱికిస్వభావము కలవయినను, క్షుద్బాధ యనివార్యమయినప్పు డత్యంతధైర్యముకలవై సంక్షోభించి యెద్దులమీఁదను గుఱ్ఱములమీఁదను మనుష్యులమీఁదను సహితము పడి మహాభయంకరమయినవగును. అవి శీతముచేత బాధితములయి మేతదొరకనప్పుడు తెంపరితనముతో పర్వతములు వెడలివచ్చి దేశముమీఁదపడి రషియా మొదలయిన దేశములయం దపరిమితహానినిగలుగఁజేయును. రషియాదేశమునందు మొత్తముమీఁద ప్రతిసంవత్సరమును రెండువందల మనుష్యులను అనేకవేల పశువులను గొఱ్ఱెలను తోడేళ్లు చంపుచుండును.

అమెరికాఖండమునం దొకజాతి పసపు వర్ణముగల తోడేళ్ళుగలవు. అవి మందలుగా దండయాత్రవెడలి గేదెలమందలమీఁదఁబడి తఱిమి కాలుతీసి వానిని చెదరినవానిని పట్టివధించి భక్షించును. ఆదేశమునందు సహితము తోడేళ్లు పూర్వమంత విస్తారముగా లేక యిప్పుడంతకంతకు తక్కువగుచున్నవి. [సశేషము.]

NOTICE.

Such of our Subscribers as are in arrears for the current year are requested to send in their subscriptions at once. In case they do not do so by the end of this month, the next number will be sent by value payable post.

ఈసంవత్సరపు చందానుపంపని చందాదారులందఱును తమచందాధనమును వెంటనే పంపవలయునని కోరుచున్నాము. వారీమాసాంతము లోపలఁబంపనియెడల, పయిసంచికయిట్టివారికి వ్యాల్యూపేయబిల్ పోష్టుద్వారాపంపఁబడును.

Her Majesty the Queen Empress of India.



శ్రీ విక్టోరియా మహారాజ్ఞీ ఇండియా చక్రవర్తినిగారు.

క॥ శ్రీకరుఁడగు పరమేశుఁడు
ప్రాకటకరుణాప్రపూర్ణ భావముతోడన్
జేకొని ప్రోచుత గుణర
త్నాకర విక్టోరియా మహారాజ్ఞీమణిన్.
